నవయుగ

ఆంధ్ర యువజన ఫెడరేషన్ పక్షపత్రిక

సంపుటి 2 | 1948 మే 20 | సంచిక 6

నవాబు గోరీపైనే ఆంధ్రప్రజారాజ్యస్థాపన

"నైజాం ప్రభుత్వం ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు పార్టీలపై నిషేధం తొలగించుతున్నట్లుగానూ, ముఖ్యనాయకులపై వారంట్లు రద్దుచేసినట్లుగానూ ఈనెల మొదటివారంలో ఒక ప్రకటన చేసింది. నైజాం శాసనసభలో మాట్లాడుతూ ఏప్రిల్ 28 తేదీన ప్రధాన మంత్రి లియాఖత్ అలీ 'రహస్య కార్యకలాపాలను మానివేస్తే కమ్యూనిస్టుపార్టీపై నిషేధం రద్దుచేయడానికి తనకెట్టి అభ్యంతరం లేదని' ప్రకటించాడు.

"ఆంధ్రపత్రిక, జన్మభూమిలాంటి పెట్టుబడిదారీ పత్రికలు పైవార్తలకు విపరీత శీర్షికలలో నైజాంనవాబు ప్రభుత్వానికి కమ్యూనిస్టు పార్టీకి ఏదో రాజీ జరుగబోతున్నట్లుగా ప్రకటించాయి. ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు [illegible]ను నిందించుతూ వ్యాఖ్యానాలు [illegible]యి.

"ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు పార్టీలు తమ కృషిద్వారా తెలంగాణా ప్రజలలో విప్లవ చైతన్యాన్ని కలిగించాయి. 1946 నల్లగొండ పోరాటాలతో ప్రారంభమయిన తెలంగాణా ప్రజాసమరంలో యెందరు వీరులు వీరవనితలు ఆత్మార్పణంచేసి పోరాడుతున్నారో తమ రక్తంతో ఆంధ్రజాతి దివ్య చరిత్రను లిఖించుతున్నారో ఆంధ్ర మహాజనులందరికీ తెలుసు. నైజాం పోలీసులు, మిలిటరీ ప్రజలను దోచుకుపోతున్నారు. వందల కొలదీ గ్రామాలను భస్మీపటలం చేస్తున్నారు. ఎందరో తెలుగు తల్లులు నైజాం నరకాసురుడి గూండాలచే అవమానింప బడ్డారు.

అట్టి నైజాం నవాబుతో ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీలకు రాజీ లేనేలేదు. నైజాం నరకాసురుణ్ణి సమూలంగా నాశనంచేసి తెలుగు తల్లుల అవమానాన్ని తీరుస్తామనీ, తెలంగాణా ప్రజా సమరంలో బలియైన అజ్ఞాత వీరులకుఆత్మశాంతి చేకూర్చుతామనీ హామీ యిస్తున్నాము. నైజాం నవాబు ఏజెంట్లు అయిన దేశముఖులను, జాగీర్దారులను, రజాకార్ గూండాలను కూకటి వేళ్ళతో పెకల్చివేసి ప్రజారాజ్యాన్ని స్థాపించి విశాలాంధ్రకు పునాదులు వేస్తాము ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీల తరఫున శపథం చేస్తున్నాము.

ఇప్పటికప్పుడే నల్లగొండ, వరంగల్లు, కరీంనగర్, అత్రాఫ్ బల్దా, ఆదిలాబాద్ జిల్లాలలో దాదాపు 2500 గ్రామాలలో ఆంధ్ర ప్రజాసైన్యం నైజాంప్రభుత్వాన్ని నాశనంచేసింది. దేశముఖ్ - జాగీర్దారీ విధానాన్ని రద్దుచేసి రైతాంగానికి భూమిని

(మిగతా 15-వ పేజీలో)



సంపాదకీయం

ప్రభుత్వానికి ఆచార్యరంగా ఏజన్సీ

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ఆచార్య రంగాగారి అధ్యక్షతను సమావేశమయి "కమ్యూనిస్టులు _ వారి సానుభూతి పరుల జాబితాలను తయారుచేసి, ప్రభుత్వానికి అందచేయాలని" తీర్మానించింది. బొంబాయి అఖిల భారత కాంగ్రెసు సమావేశంనుంచి వచ్చిన వెంటనే ఆచార్యుడు చేయించిన ఘనకార్యమిది!

పశ్చిమగోదావరి కాంగ్రెసుకమిటీ "కమ్యూనిస్టులను పట్టించిపోలీసులకు సహాయం చేయాలని" అదివరకే ఒక సర్క్యులర్ పంపింది. పశ్చిమకృష్ణా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నం యీ సి. ఐ. డి. పని చేయడం ఇదివరకే ప్రారంభించాడు. పెనుమలూరు, వెల్దిపాడు రైతాంగంపై తుపాకికాల్పులు, లాఠీచార్జిలు చేయించాడు. అనేకమంది రైతులను కూలీలను కమ్యూనిస్టులని సాకుచెప్పి అరెస్టు చేయించాడు.

కాంగ్రెసు మంత్రులు కోటీశ్వరులులతోనూ, జమీందారులతోను కలసి, కార్మికులపైన, రైతాంగంపైన దౌర్జన్యాలు చేస్తున్నారు. కాకాని వంటి కాంగ్రెసు నాయకమ్మన్యులు పోలీసు ఏజెంట్లుగా పనిచేస్తున్నారు. ఆచార్య రంగా అధ్యక్షతను ఆంధ్ర కాంగ్రెసు చేసిన తీర్మానం ప్రజా వ్యతిరేక కార్యాలన్నిటికి కాంగ్రెసు ముద్ర వేస్తూంది.

రైతాంగంనుండి దౌర్జన్యంగా తక్కువధరకు ధాన్యం నిర్బంధంగా ప్రభుత్వం వసూలుచేస్తూంది. "రైతు బాంధవుడ"ని పేరుపెట్టుకున్న రంగాగారికి ఆ దుండగాలను నిరసించాలసిన అవసరం కనిపించలేదు. పోలీసు నిర్బంధాలను నిరశించుతూ రైతు పక్షాన నిలబడిన కమ్యూనిస్టులను, చల్లపల్లి-మునగాల జమీందారులకు వ్యతిరేకంగా రైతాంగ పోరాటాలకు సారధ్యం వహించిన కమ్యూనిస్టులను అరెస్టు చేయడానికి ప్రభుత్వానికి సాయపడమని, సి.ఐ.డి.పని చేయమని తన శిష్యులకు సలహా యిస్తున్నాడు.

ఇంకెక్కడి 'రైతుబాంధవ్యం?' కాంగ్రెసు వర్కింగుకమిటీలో సభ్యత్వము వచ్చాక, జమీందారుల - కోటీశ్వరుల మిత్రత్వం దొరికాక రైతులతో పనేమివుంది? "ఏరు దాటాక తెప్ప తగులబెట్టేరకం!"

* * *

కాంగ్రెసు ప్రభుత్వం గుడ్డలపైన కంట్రోళ్ళను పూర్తిగా ఎత్తివేసింది. నూలు, బట్టలను యికముందు మిల్లు యజమానులు ఇష్టమొచ్చినట్లు ధర ఎగుమతి చేయవచ్చు, ఇష్టమొచ్చిన ధరలకుఅమ్మవచ్చు తానులపై మిల్లు ధర అచ్చువేయాలనే నియమంకూడ లేదు.

బట్టల మిల్లుల యజమానులకు, దొంగ వ్యాపారులకు సంపూర్ణమైన సేచ్ఛ. ప్రజలను నిలువునా దోచుకోవచ్చు. అడ్డేమీ లేదు.

ఇలా నిలువు దోపిడీకి లైసెన్సు యిస్తూనే ఇండియాప్రభుత్వం ప్రకటనలో ఒకమరతు పెట్టింది. బట్టల ధరలు విపరీతంగా పెరిగితే మళ్లీ కంట్రోళ్లను ప్రవేశపెడతానని బెదరించింది. ఇదంతా మేకపోతు దబాయింపుమాత్రమే. ఏమంటేకంట్రోలు సడలింపుచేశాక మిల్లుబట్టల ధరలు రెట్టింపు అయ్యాయి. అవన్నీ చూస్తూనే యిపుడు ఇండియాప్రభుత్వం కంట్రోళ్లను పూర్తిగా రద్దుచేస్తూంది. అలాంటప్పుడు దొంగ వ్యాపారులు యీప్రభుత్వం బెదరింపును ఏమిలెక్కచేస్తారు? 'తాటాకు చప్పుళ్లకు బెదరడానికి కుం[illegible] కాదు' వారు.

ఈ విషయమై వ్యాఖ్యానించుతూ బిర్లా పత్రిక "ఈస్టరన్ ఎకనమిస్టు" ఇలావ్రాసింది: "ప్రభుత్వబెదరింపులు ఎవరినీ మోసపుచ్చజాలవు. స్పెక్యులేషన్ హెచ్చి ధరలు మరింతపెరుగుతాయి" అని వెక్కిరించింది.

(మిగతా 11 వ పేజీలో)

విప్లవవీరుడు భరద్వాజ్

ఏప్రిల్ 8 వ తేదీన డెహరాడూన్ జెయిలులో ఒక రాజకీయ ఖైదీ క్షయవ్యాధి తీవ్రతతో మరణించాడని పత్రికలు బరువైన వార్తను మోసుకవచ్చాయి. దానితోపాటు యు. పి. కాంగ్రెసు పోలీసుమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి తన 'మిత్రుణ్ణి' కోల్పోయాననే 'సంతాపం'లో కార్చిన 'కన్నీరు' పత్రికల నిండా ప్రవహించింది.

మరికొన్ని రోజులకు..... 'ఇదిమరణం కాదు దారుణహత్య' (హుంకార్ పత్రిక) 'ఇది ప్రజాప్రభుత్వ చర్య కాదు. ఫాసిస్టు ప్రభుత్వ చర్య' (విప్లవ) 'ఇది పోలీసుమంత్రి శాస్త్రి కన్నీళ్ళతో కడిగితే చెరిగేమచ్చ కాదు'(నెహ్రూపత్రిక 'నేషనల్ హెరాల్డు') అంటూ అనేక పత్రికలు గొంతెత్తి ఘోషించాయి. 'ఈ దుర్మార్గానికి ప్రభుత్వం జవాబీయాలి'అని అలహాబాద్ సాహితీ పరులూ, మేధావంతులూ ప్రధాని నెహ్రూను నిగ్గదీసి అడిగారు. ఎవరీరాజకీయ ఖైదీ!

పీడితజన సంక్షేమం కంకణంధరించి దీక్షాబద్ధుడై, తన జీవితంలో ప్రతిక్షణం, వారిసేవకేఅర్పించి అమరత్వం పొందిన సమరవీరుడాతను. పొగలలో, సెగలలో కృశించి నశించుతూన్న కార్మిక లోకంలో విప్లవజ్యోతిని వెలిగించిన మహాయోధుడాతడు!అతడే చంద్రదత్త భరద్వాజ్!

అది 1930 సంవత్సరం. ఆర్థిక మాంద్యం రోజులవి! దేశం నలువైపులా బ్రిటిషుప్రభుత్వంపై అసంతృప్తి జ్వాలలు పెచ్చుపెరుగుతున్నాయి. ఈఅసంతృప్తిని ఒక సంఘటిత స్వరూపంగా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఆపరిస్థితులలో కామ్రేడ్ భరద్వాజ్ రాజకీయరంగంలోకి తన పూర్తికాలాన్ని వినియోగించటానికిముందుకువచ్చాడు. యు.పి.రాష్ట్రంలో యువజనోద్యమం ప్రారంభించాడు. ఫలితంగా 1931 లో యు. పి. రాష్ట్ర యూత్ లీగ్ కు పండిట్ నెహ్రూ అధ్యక్షుడుగాను, భరద్వాజ్ కార్యదర్శిగాను ఎన్నుకోబడ్డారు. అప్పుడే మీరట్ కుట్రకేసు నడుస్తోంది. ప్రముఖ కార్మికనాయకులంతా జైళ్ళల్లో బంధించబడ్డారు. ఆ పరిస్థితులలో తాను వారు లేనిలోటు తీర్చాలనుకున్నాడు భరద్వాజ్. వెంటనే కార్మికరంగంలోకి ఉరికాడు. బొంబాయి కార్మికుల సమ్మెలకు నాయకత్వం



శ్రీ భరద్వాజ్

వహించి నడిపాడు. బి. అండ్ సి. ఐ. రైల్వే కార్మికులను ట్రేడ్ యూనియన్లలో సంఘటిత పర్చాడు. ఈ సందర్భంలోనే 1933 లో కార్మికుల నుత్తేజపరుస్తూ ఇచ్చిన ఉద్రేకపూరిత ఉపన్యాసానికి ప్రభుత్వం భరద్వాజ్ కు

రచన:
ప్రత్యగాత్మ

2 సంవత్సరాలు జైలుశిక్ష విధించింది. జైలు నుంచి విడుదలైన దగ్గరనుంచీ భరద్వాజ్, కాన్పూరు కార్మికులలో, యూసఫ్ తో కలిసి పనిచేశాడు. యు. పి., బీహారు, పంజాబ్ రాష్ట్రాలలో కార్మికోద్యమానికి పునాదులు వేశాడు.

1938 లో ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సభ్యుడుగా ఎన్నుకోబడ్డాడు. అప్పటినుంచీ ఎ. ఐ. సి. సి. లో కమ్యూనిస్టు సభ్యులకు నాయకత్వం వహించి పనిచేసేవాడు. 1940 వ సంవత్సరం రాంఘర్ కాంగ్రెస్ జరగబోతోంది. అప్పటికే కమ్యూనిస్టుపార్టీ ముఖ్యులందరిపైనా ప్రభుత్వవారంట్లున్నాయి. కానీ తాను ఎ. ఐ. సి. సి. సమావేశంలో మాట్లాడాలి. మితవాదుల రాజీ సంధానం నిరసించి విప్లవపంథా చూపాల్సిన అవసరం ఉంది. అందుకే సమావేశంలో మాట్లాడమని పార్టీ ఆదేశించింది. ఎ. ఐ. సి. సి. సభాస్థలంచుట్టూ పోలీసు విద్యుత్కత్తుల పహారాలు! భరద్వాజ్ కోసం సి. ఐ. డిలు పిచ్చికుక్కల్లా తిరుగుతున్నారు. ఇంతలోకే మైక్ లోనుంచి భరద్వాజ్ గంభీరధ్వని! సి. ఐ. డీలూ పోలీసులు ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు! ఉపన్యాసం కాగానే ఏమైనాసరే పట్టుకోవాలని ప్లానులువేశారు. గేట్లన్నీ పోలీసుకాపలా! కాని...ఏడీ భరద్వాజ్! కాకాహుష్!

అమరగాథ

ఇంతలోనే ఎట్లా మాయమయ్యాడు! సి. ఐ. డీల ముఖాలు సున్నపు పిడతలయ్యాయి.

మొత్తానికి ఎట్లాగైతేనేం 40-41 లోనే ప్రభుత్వం భరద్వాజ్ ను పట్టుకుని జైల్లో పెట్టింది. అప్పటికే రాత్రింబగళ్లు విరామమెరుగక పనిజేస్తున్న భరద్వాజ్ ఆరోగ్యం పూర్తిగా చెడిపోయింది. అందులో జైలులో జీవితం. క్షయవ్యాధి ప్రారంభమయ్యింది. 43 లో ప్రజాందోళన ఫలితంగా క్షయతో బాధపడుతున్న భరద్వాజ్ ను ప్రభుత్వం విడుదల చేసింది.

అప్పటినుంచీ క్షయవ్యాధి మరింత తీవ్రమయింది. మంచందిగి పది అడుగులు వేయలేని స్థితికి వచ్చాడు. ఈ పరిస్థితులలో ఏప్రియల్ 1 వ తేదీనాడు పోలీసు కమీషనర్ భార్యతో సహా భరద్వాజ్ యింటికి వచ్చాడు. ఆ సమయంలో రక్తం కక్కుతున్నాడు. ఈ పరిస్థితి కళ్ళార చూచాడు పోలీసుకమీషనర్. మరి నాలుగు రోజులకు....

104 డిగ్రీల జ్వరంతో స్పృహతప్పి ఉన్నాడు.

తరువాయి 14 వ పేజీలో

8 ఏళ్ల బాలుడు అరెస్టు

9-5-48 న ఆచార్యరంగా నైజాం సరిహద్దు ప్రయాణ సందర్భంలో లింగాల అనే గ్రామములో మీటింగు యేర్పాటుచేశారు. రంగా గారు తన యిష్టము వచ్చినట్లు కమ్యూనిస్టులను విపరీతంగా దూషించుచు, కమ్యూనిస్టులను ప్రభుత్వమునకు పట్టించవద్దని తన నిజ స్వరూపము బయటపెట్టుకున్నారు. మీకు కమ్యూనిస్టులు కావాలా? కాంగ్రెస్ కావాలా? అని ప్రశ్నించారు సభికులను. అప్పుడు పెనుగంచిప్రోలు గ్రామ కాంగ్రెసు సభ్యుడయిన కుంచు పెదగోపయ్యగారి పిల్లవాడు లేచి 'కమ్యూనిస్టులు కావాలి' అని ప్రత్యుత్తర మిచ్చాడు. కోపోద్రిక్తుడయిన రంగా అరెస్టు చేయించారు. ఇది అన్యాయమని చెప్పబోయిన జోసెఫ్‌గారిని అరెస్టుచేశారు. వీరిని రాయవెల్లూరు డిటెన్యూలుగా పంపారు. కాకాని వెంకటరత్నం బాయనెట్ తో పొడిస్తేసరి అని అన్నారు. ప్రజలు అసహ్యించుకున్నారు.

నిమ్మగడ్డ గ్రామంపై మల్బారు పోలీసు దాడి

12వ తేదీ తెల్లవారుఝాము 2 గం|| వేళ షుమారు 30 మంది మల్బారుపోలీసు స్థానిక పోలీసులతో వచ్చి నిమ్మగడ్డ గ్రామంపై దాడి జరిపారు. కొత్తపాటి సత్యనారాయణగారి యింట్లో ప్రవేశించి గాజుసామాన్లు పూర్తిగా బద్దలుకొట్టారు. ఒక వెండిగిన్నె యెత్తుకపోయారు. తలుపు విరగగొట్టి యెవ్వరూ యజమానులు లేని సమయాన యింట్లో ప్రవేశించారు. జీతగాని కొట్టి అరెస్టుచేశారు. ఆపైన మాలెంపాటి భాస్కరరావు యింట్లో ప్రవేశించి జీతగాని అరెస్టుచేశారు.

మాలపల్లిలో ప్రవేశించి 4 గుర్ని కొట్టి అరెస్టుచేశారు. 4 కోళ్ళు, 8 చెంబులు, 1 టిఫిన్ కారియర్ యెత్తుకెళ్ళారు. కన్వడ్డ కుండల్లా బద్దలుకొట్టారు. నానాభీభత్సం చేశారు. మొత్తం గ్రామంలో నష్టపడిన సామాన్ల విలువ 80 రూ వరకు వుంటుంది.

అరెస్టు చేసినవారిని నడకుదురు పోలీసు క్యాంపుకు తీసుకువెళ్ళారు. వేములపల్లి వెంకటనారాయణను చంపిందెవరో (ఈయన జమీందారు మనిషి) చెప్పమని నిర్బంధించారు. "మాకేమీ తెలియదు"అని సమాధానం చెప్పినారు. అరెస్టుచేసిన 5 గురిని వదిలి 1రిని ఉంచారు. ఇలాగే చుట్టుపట్ల గ్రామాలనుండి 8 రో. నుండి అనేకమందిని తీసుకవచ్చి క్యాంపులో తమకు కావలసిన విషయాలు చెప్పమని నిర్బంధించుచు బాధించుచున్నారు.

చిలకలూరి పేట: 4-5-48

కమ్యూనిస్టుపార్టీ, పొగాకు కార్మిక సంఘాల యాజమాన్యాన మేదినోత్సవం బ్రహ్మాండంగా జరుపబడినది. 250 మంది స్త్రీ పురుషులతో ఊరేగింపు అనంతరం 800 మందితో యం. పిచ్చియ్యగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. కె. మల్లయ్యగారు మే దినోత్సవ ప్రాముఖ్యతనుగూర్చి ప్రభుత్వ నిరంకుశనిర్బంధ విధానాన్ని గురించి ఉపన్యసించారు. ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని ఖండిస్తూ, కార్మిక నాయకులను విడుదలచేయాలని తీర్మానించారు.

ఆవీ-ఈవీ

సౌత్ ఇండియన్ రైల్వేలో సమ్మె తీవ్రత

చెంగల్పట్టులో 40 మంది ఫోర్మన్‌లు, డ్రైవర్లతో ప్రారంభించబడిన సమ్మె నలుమూలలకీ పాకింది. చెంగల్పట్టు—ఆర్కోణం మధ్య రైళ్ళ రాకపోకలు రద్దు చేయబడ్డాయి. మద్రాసుకు చేరవలసిన తిరుచునాపల్లి ఎక్స్‌ప్రెస్, ధనుష్కోటి ప్యాసెంజరు, తిరుచునాపల్లినుండి కదలనేలేదు. షెన్‌కోట పాసింజరు విల్లిపురంలో ఆగిపోయింది.

అధికారులు సమ్మెదారులు తిరిగి పనిలోకి వచ్చారని ఒకపక్క బుకాయిస్తూనే రెండో పక్క సమ్మెపరిస్థితి మామూలేనంటున్నారు.

ప్రధాన రహదారిలోని నాలుగు మద్రాసు రైళ్ళు నడచుటలేదు. దారిలో టపాలు తప్ప ఏవీ విల్లిపురం (మద్రాసుకు చేరువలోనిది) దాకానే తీసుకోబడతాయని నోటీసుకట్టారు అధికారులు.

కంచి ప్యాసింజరు, ఎక్స్‌ప్రెస్ రద్దుచేయబడినవి.

తాజా వార్తలు

బెజవాడలో ఆంధ్రరాష్ట్ర మునిసిపల్ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ ఎల్. వి. రత్నం గారిని 16-వ తేదీన అరెస్టు చేశారు. దానికి నిరసనగా మునిసిపల్ కార్మికులు సమ్మె ఊరేగింపు జరిపారు. సమ్మెలో శాంతిరక్షణ పేరిట 7 గురు కార్మికులను అరెస్టుచేశారు.

* * *

గుంటూరులో 16-వ తేదీ రాత్రి శ్రీ దేవిశెట్టి అప్పారావుగారిని అరెస్టుచేశారు. ఇతరుల జాడలు చెప్పమని దారుణంగా కొట్టినట్లు తెలుస్తోంది.

* * *

బెజవాడలో ఆర్. ఎస్. ఎస్. వారికి ప్రజలకు మధ్య జరిగిన సంఘర్షణలలో అరెస్టు చేయబడ్డ శ్రీ కాట్రగడ్డ మధుసూదనరావుగారు మొదలగు పురప్రముఖులను, కమ్యూనిస్టు నాయకులను హైకోర్టువారు జామీన్‌పై విడుదల చేసిరి.

కమ్యూనిస్టు వ్యతిరేక మతం

"కమ్యూనిస్టు పెనుభూతాన్నుండి రక్షించుకునేందుకు అమెరికా అప్పులు పెట్టు"తోంది. అమెరికాఅప్పుమీద బ్రతికే గ్రీసు ప్రభుత్వం కమ్యూనిస్టుల నురితీస్తోంది. కమ్యూనిస్టులనణచకపోతే లాఅండ్ ఆర్డర్‌ను చేతుల్లోకి తీసుకుంటామనే బెంగాలు కోటీశ్వరుల బెదిరింపుకు లొంగి బెంగాలు ప్రభుత్వం కమ్యూనిస్టుపార్టీని నిషేధించింది. మద్రాసుప్రభుత్వం కొత్తసైన్యాన్ని, అదనపు పోలీసుబలగాన్ని తయారుచేసింది. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కమ్యూనిస్టులను పట్టివ్వమని ప్రబోధిస్తోంది. యువజన కాంగ్రెస్ రంగావర్గం అది 'దేశభక్తి' అని ఘోషించుతోంది, బ్రిటిష్ ఫాసిస్టు ఆస్వాల్డ్ మోస్లీ కమ్యూనిజాన్ని అరికట్టేందుకు గాను "సోవియట్ శత్రుసంఘం" స్థాపించుతాడట. దానికి బ్రాంచీలు మద్రాసు, బొంబాయి, కలకత్తాలలో తెరవడానికి ప్రయత్నించుతున్నాడట. వీరందరిస్థానం ఆ సంఘంలోనా?

కత్తిరింపులు

పండిట్ జీ!

మెదడుకు కొంచెం మేతపెట్టండి!

కమ్యూనిస్టులు అత్యంత అభివృద్ధినిరోధకులంటూ ఈమధ్య తమరు సెలవిచ్చారు. 1928 లో బెంగాల్ స్టూడెంట్సు కాన్ఫరెన్సుకు అధ్యక్షత వహించినపుడు తమరేమన్నారో గుర్తుకు తెచ్చుకోండి. మీరన్న మాటలివి:

"సోషలిజం అనగానే కొందరి మిత్రులకు గాభరా పుడుతోంది. ఇక కమ్యూనిజం సంగతేమిటి? ఈ మాట చెప్పేసరికే శాసన సభలలోని మన పెద్దలు తమ నెరసిన తలలను పంకించుతారు. గడ్డాలు సవరిస్తారు. కాని వారిలో ఎవరికైనా కమ్యూనిజంఅంటే ఏమిటో కొద్దిగానైనా తెలుసా అని నా అనుమానం. అసెంబ్లీలో కొత్తగా రెండు శాసనాలు తేబోతున్నారు. ఒకటి కార్మికోద్యమాన్ని అణచడానికి. ప్రభుత్వం కమ్యూనిస్టులని అనుకునేవారిని దూరంగా వుంచడానికి రెండవ బిల్లు. టాంకులు, విమానాలు, భయంకర మారణ ఆయుధాలు కలిగిన బలిష్ఠమైన బ్రిటిష్ సామ్రాజ్యవాదం, కొత్తసిద్ధాంతాన్ని (కమ్యూనిజాన్ని) ప్రచారంచేసే కొద్దిమంది వ్యక్తులనుజూచి భయపడటం విచిత్రమైన సంగతే ...... ఒక కొత్తభావమే (కమ్యూనిజం) అపాయకరమైనదైతే, అది ఆకర్షణీయమైన విషయం కూడా... అది దేశదేశాల సరిహద్దులు దాటి వస్తుంది... బాయొనెట్లు, యుద్ధసైనికులు దానిని ఆపలేరు... కమ్యూనిస్టు భావం ఏమిటి? కమ్యూనిస్టుల పద్ధతులలో చాలావాటితో నేను ఏకీభవించను. ఇండియాలో ప్రస్తుత పరిస్థితులకు కమ్యూనిజం ఎంతవరకు సరిపోతుందో నాకు సరిగా తెలియదు. కాని సమాజానికి ఆదర్శమైన సిద్ధాంతంగా కమ్యూనిజాన్ని నేను అంగీకరించుచున్నాను. ప్రపంచం వినాశనం నుండి తప్పించుకోవాలంటే, సోషలిజమే— సోషలిజం ఒక్కటే— శరణ్యం."

* * *

ఇండియాపై డాలర్ భస్మాసుర హస్తం

...."అమెరికా నెమ్మది నెమ్మదిగా బ్రిటిషువారి స్టెర్లింగ్ బ్లాక్ను, సామ్రాజ్యవాదానికి గల ప్రధమ అవకాశాలను (ఇంపీరియల్ ప్రిఫరెన్సు) దెబ్బగొడుతుంది. దానితోపాటు పశ్చిమార్ధ భూగోళంనుంచి, దూరప్రాచ్యంనుండికూడా బ్రిటన్ను తోలివేస్తోంది. బ్రిటిష్ "బ్రిటిషు కిరీటంలోని రత్నం" అనదగిన ఇండియాపై హడావిడిలేకుండా నెమ్మదిగా ఆక్రమించుకొంటోంది."

"For A Lasting Peace For A Peoples Democracy" ఏప్రిల్ సంచిక నుండి

× × ×

......" ఇండియా ప్రభుత్వ వ్యవహారాలలో అమెరికా జోక్యం కల్గించుకొనే ప్రయత్నిస్తున్నదని ఢిల్లీలో అనుకుంటున్నారు. అమెరికా ప్రభుత్వ డిపార్టుమెంటు సప్లయిచేసిన భోగట్టాపట్టియే ఇండియా, పాకిస్తాన్, బర్మా మొదలగు దేశాలలో కమ్యూనిస్టు పార్టీలపై నిర్బంధ చర్యలు తీసుకున్నట్లు ఒక అమెరికా వార్తాసంస్థయే బయటపెట్టింది.

గోనెసంచుల కోటాపద్ధతిని రద్దుచేయవలసిందని కామర్సుమంత్రి భాభాను, అమెరికా రాయబారి గ్రాడీ అడిగినట్లు కామర్సుమంత్రి కార్యదర్శి దేశాయి ప్రకటించాడు.

"అమెరికా ప్రభుత్వం తనతో వాణిజ్య, స్నేహ, నౌకాసంధిని చేసుకోవలసిందని ఇండియా ప్రభుత్వాన్ని త్వరపెడుతూందని అధికారవర్గాలకు సన్నిహితులైనవారంటున్నారు.

"ఇండియాను అమెరికా తన యిష్టంవచ్చినట్లు నడుపుతోందని కొందరు రాజకీయవేత్తలు అనుకొంటున్నారు. ఈనాడు మిత్రరాజ్య సమితిలో ఒక సభ్యురాలుగా అమెరికా ప్రవర్తించడంతేకాదు. వివిధ దేశాలకు, యుద్ధంలో దెబ్బతిన్న దేశాలకు సహాయపడుతూ అన్నిచోట్లా తన ఏజన్సీలను నెలకొల్పుతూంది. ఇలా తన రాజకీయపు త్రాళ్లతో ఆదేశాలను అమెరికా బంధించుతూంది.

"స్వతంత్ర నుండి"

* * *

గాంధిజీ చిత్రం ఏడుస్తూంది!

"అఖిలిండియా కాంగ్రెస్ కమిటీ చారిత్రిక సమావేశం" ఏప్రిల్ 24 న బొంబాయిలో సమావేశమయింది. చర్చిగేట్లో నిర్మించిన పెండాల్కు 61 వేలు (కొందరు 8 లక్షలని కొందరి అంటినా) ఖర్చయింది.

కాంగ్రెస్ పోస్టర్ లో "కీరులను కలిసికొండి" అని వ్రాయబడింది. (ఇదంతా యస్. కె. పాటిల్ గారి భావపరంపర లెండి!)

"సగటున పావలాకంటె రోజుకూలి రాని ఈ దేశంలో ఆ "కీరులను" కలిసికోవాలంటే చాలకష్టం. 10 రూపాయలు కనీసపు టిక్కెట్టు,

"బ్లాక్ మార్కెట్టుదార్ల కాస్ట్లు-బూరాయిక్స్! ప్లిమౌత్లు, ఫోర్డులు, షెవర్లెట్లు— కాంగ్రెసు వీరాభిమానుల పంక్తులు పంక్తులుగా పోతున్నాయి. కాంగ్రెసుకు "ప్రజలు" చూపుతున్న సపోర్టుకు ఇది నిదర్శనంగదూ. ప్రక్కపోతున్నవారు "ఇదేదో మోటారుకార్ల ఎగ్జిబిషన్ కాబోలులే" అని పొరబడ్డారు.

"ఈ సాధ్య ప్రభుత్వం పెట్టుబడిదార్ల ప్రోత్సాహంతో "ఆసియా యోజనా ఉత్సవ

(మిగతా 6-వ పేజీలో)

అంతర్జాతీయ వార్తలు

చైనా.

జెహాల్ రాష్ట్రంలో కమ్యూనిస్టుల విజయం

గతవారంనుంచి ప్రారంభింపబడిన కొత్త రంగంలో కమ్యూనిస్టు దళాలు విజృంభించాయి. దాదాపు జెహాల్ రాష్ట్రంనుంచి చెంగ్-కై-షేక్ సైన్యాలు పొలిమేరలు దాటి పరిగెత్తుతున్నాయి అని వార్తలు. రాజధానీ నగరం చెంగ్ టెహిని ఇవాళో రేపో కమ్యూనిస్టుదళాలు ఆక్రమించగలరని అంటున్నారు. నగరంనుంచి పౌరులను, సైన్యాలను ఖాళీ చేయిస్తూ ఏమీ ఫర్వాలేదనీ అవసరపు సేనలను దింపి కమ్యూనిస్టులను నాశనం చేస్తామని ఉత్తర చైనారంగ సేనాని ఒకరు విలేఖరులకు సందేశం ఇచ్చారు.

చైనా ప్రాకారాని రెండు వైపులనుంచి కమ్యూనిస్టు దళాల కొత్తముట్టడుల ప్రారంభంతో చైనా ప్రాకారంద్వారా వెళ్ళే రైలు మార్గం బందయి, ఉత్తర చైనాకు చంగ్ కై-షేక్ సైన్యాల సరఫరా విమానాలద్వారా చేసుకోవలసిన దుస్థితిపట్టింది. కమ్యూనిస్టు గెరిల్లా దళాలు, విమానాలద్వారా దిగినవారిని దిగినట్టుగానే యమపురికి పంపుతున్నారని హోక్సీ రాష్ట్రంనుంచి వార్తలువస్తున్నాయి.

*　　　*　　　*

పాలస్తీనా:

స్వతంత్ర యూదుప్రభుత్వ అవతరణ

15 వ తేది బ్రిటిష్ మాండేటరీ అధికారం రద్దవటంతో ఆ నిమిషంలోనే స్వతంత్ర యూదు ప్రభుత్వం అవతరించింది. అప్పటికే యూదుసైన్యాలు జాఫానగరాన్ని స్వాధీన పర్చుకున్నాయి. కొత్తయూదు 'ఇజ్రాయిల్' ప్రభుత్వం వైజ్మన్ అధ్యక్షతను టెలివీవ్‌ను రాజధానిగా పరిపాలన ప్రారంభించింది. కొత్త యూదు ప్రభుత్వాన్ని అమెరికా రష్యా ప్రభుత్వాలు గుర్తించాయి. అయినా బ్రిటన్ అరబ్బులకే సహాయంచేయనిశ్చయించుకున్నట్లు తెలుస్తోంది. ఈజిప్టు సైన్యాలు అరబ్బులు రాజధానినగరం టెలివీవ్ వైపు పురోగమిస్తున్నట్లు వార్తలు [illegible]న్నాయి.

(6 వ పేజీ తరువాయి)

వాలు" అంటూ పెట్టారు. అవి ఆసియా యువకులకెంత ప్రాధాన్యతనపించాయో 1948 ఆలిండియా కాంగ్రెస్‌కమిటీకూడా అంతే ప్రాధాన్యత వహించింది

ఎ. ఐ. సి. సి. సమావేశం కంట్రాక్టర్ల సెలవుదినంగా ఉపయోగపడింది. బొంబాయి కాంగ్రెసువాదులు కాంట్రాక్టులనుపొందడంలో సహాయపడ్డారు."

*　　　*　　　*

ఈ "వారాంతంలో బొంబాయి సిటీపోలీసులుచాలహడావిడిగా తిరిగారు. ఏదోపత్రికల్లోలాగు జరిగిన రోజుల్లో ఎంతమంది ఉంటారో అంతమంది కన్పడ్డారు"

"1947 ఆగస్టులో ఒక ఇంగ్లీషువాడు (లార్డ్ మౌంట్ బాటెన్) స్వేచ్ఛగా కన్పడిన పుల్లాయికల్లా షేక్‌హాండ్ ఇస్తూ, తిరగగలిగినపుడు "మన ప్రజావీరుల"ను (కాంగ్రెసు నాయకులు) ఎందుకంతగా పోలీసులు కాపలాగా [illegible]వలసి వచ్చిందో మాకర్థంకాలేదు.

"ఇదే వారాంతంలో ప్రజాతంత్రం, ప్రజారక్షణ లా అండ్ ఆర్డర్ అనే పేరుతో మొరార్జీ దేశాయిగారి పోలీసులు "న్యూ ఏజ్" ప్రింటింగ్ ప్రెస్‌ను సోదాచేసి, "పీపుల్స్ ఏజ్"ను మూసివేశారు.

"ఎ. ఐ. సి సి. పెండాల్‌లో, "ప్రజల సరఫు" పదిరూపాయల టిక్కెట్లుకొన్న పెద్దమనుష్యులు "జై హింద్" అని అరుస్తున్నారు. కాని ప్రజలుమాత్రం పదిరూపాయల టిక్కెట్లు కొనలేక బయట వుండిపోయారు.

"ఎ. ఐ. సి. సి. వేదికపైన ఒక గాంధిజీ చిత్రం పుష్పమాలతో అలంకరింపబడి వుంది. కాని ఆ చిత్రంలో గాంధిజీ ఏడుస్తున్నట్లుంది. గాంధిజీని ఎరిగినవారు ఆయన ప్రజలకోసం ఏడుస్తున్నాడని అనుకొంటున్నారు."

"మార్చ్" అనే ఇంగ్లీషు వారపత్రిక ఏల్

సాగిరమ్మ

తరతరాల దాస్యపాశ
బద్ధమైన తెలంగాణా
ప్రతీకార జ్వాలలతో
ప్రజ్వరిల్లి పైకిలేసు
భవ్యోజ్వల జగత్తుకై
బాటలేస్తు సాగుతోంది.
శతాబ్దాల పరపీడక
జాగీర్దార్ దేశముఖుల
నిరంకుశపు పాలనలో
క్రుంగివంగి అణగారిన
తెలంగాణా మనతమ్ములు
నరనరాల విప్లవరుధిరం
పొంగిపార త్రుళ్ళిలేచి
విప్లవాగ్ని జల్లుతుండ్రి.
మానముకై ప్రాణమిచ్చు
తెలంగాణా తెలుగుపడచు
శీలమునే హరియించగ
'స్వాతంత్ర్యం' ప్రకటించీ
సర్దారుల నేస్తంతో
మహాఘనత వహియించిన
నైజాముకు గురిజూపే
ఆంధ్రవనిత చేత వడిశెల
అదిగదిగో తిరుగుతోంది.
విశాలాంధ్ర ప్రజారాజ్య
మమర్చగా ముందడుగిడి
గెరిల్లలై పోరుసల్పు
తెలంగాణా బాలవృద్ధు
లరుగరుగో సాగినారు.
నీకోసం కత్తిబట్టి
నీకోసం గుండెనిచ్చు
నీతమ్ముల వెన్నుపోటు
పొడవగాను యత్నించే
సర్దారుల ముష్టిలను
కుయుక్తులను హతమార్చగ
సాగిరమ్మ వేగిరమ్మ.

—ఆ. రంగారావు

చిన్న కథ

రక్తసేకరణ

ఇల్లూ, వళ్లూ గుల్లచేసే క్షయరోగంతో వెంకయ్య స్థితి నానాటా క్షీణించింది. మంచంలోనుండి లేచే ఓపిక లేకపోయినా వచ్చే-పోయేవారితో వెంకయ్య పిచ్చా-పాటీ ఊపిరి సలపకుండా వాగుతుంటాడు.

పిల్లలిద్దరూ పెళ్ళీడుకు వచ్చారు. తనుజీవించి వుండగానే వారిపెళ్ళిళ్లు చేసిచూడాలని వెంకయ్య అభిలాష.

జగన్నాథం ప్రథమ సంతానం. చదువు సంధ్యల్లో అతని కెంతో వుత్సాహంవుంది. కాని, తండ్రి రోగపీడితుడు కావడంతో చదువుకు స్వస్తిచెప్పి, కుటుంబభారం నిర్వహించాల్సి వచ్చింది.

చక్రపాణి కడసారివాడు. అయిదోఫారం చదువుతున్నాడు. అతన్నికూడా చదువు మాన్పించి అన్నకు తోడుగా వ్యవసాయంలో పెట్టాలని వెంకయ్య ఆలోచించాడు. కాని జగన్నాథం అభ్యంతరంవల్ల సాగిందికాదు.

సుసీల చక్రపాణి కంటె పెద్ద. యీసంవత్సరాదికి పదహారేళ్లు వెళ్ళిపోతాయి.

ఈ బిడ్డలను, క్షయరోగి భర్తనుచూచి రత్తమ్మ లోలోన కుమిలి కృశిస్తోంది.

జగన్నాథానికి మేనమామ కూతుర్ని నిశ్చయించారు. కాని సుసీలకు యెంత గాలించినా సరియైన సంబంధం కుదిరిందికాదు. ఆవున్న అయిదెకరాల్లోను ఒక యెకరం ఆమెకు కట్నం యిస్తామని అన్నారు.

చక్రపాణి స్కూలుకు రోజూ నాలుగు మైళ్లు పోయిరావాలి. తోటి కుర్రాళ్ళంతా సైకిళ్ళమీద పోతుంటే, చక్రపాణి తల్లిదగ్గరకు పోయి పాత సైకిలైనా కొనమని మారాం పెట్టేవాడు.

రత్తమ్మ అతన్ని బుజ్జగించి "ముందునాటికి" అనేది.

"పాత సైకిలుకూడా ముందునాటికేనా?" అని చక్రపాణి పేచీపెట్టుకునేవాడు. తల్లిచేస్తున్న పనులకు అడ్డుతగిలేవాడు.

అప్పుడు రత్తమ్మ అతన్ని గట్టిగా ఆదమాయించి మందలించేది. కాని తరువాత లోలోన బాధపడేది.

జగన్నాథం ఆరుగాలం కష్టించి పండించిన యేభై బస్తాలధాన్యం యింటిముందు పురి చుట్టారు. ఇంట్లో రోగి. చుట్టు-పక్కాలు వచ్చే-పోయే గొంప. పైగా పెళ్లిళ్లు రెండు తలపెట్టారు.

ఈ పరిస్థితులన్నీ ఆలోచించే పండిన ధాన్యం గింజ బీరుపోకుండా నిలవజేశారు. శిస్తు-తీరువాలు బదుళ్ళుచేసి కట్టారు.

ఇవతలిపుల్ల అవతలవేసే ఓపిక లేకపోయినా వెంకయ్య యీసలహాలన్నీ యిస్తుంటాడు.

"ఇంట్లోకి పైఖర్చులకి దమ్మిడీ లేదు. నాలుగు బస్తాలమ్మి బట్టలు, పైఖర్చులు గడుపుకుందా"మని రత్తమ్మ అంటే "పెళ్ళిళ్లు కలసివస్తున్నాయిగా, అన్నీ ఒకేసారి తేవచ్చులే" అని జరుపుతూ వచ్చాడు వెంకయ్య.

రచయిత:
శ్రీ కొసరాజు

కాని యిప్పుడు పెద్ద అవాంతరం వచ్చిపడింది. వూళ్లో వున్న ధాన్యమంతా పోగుజేసుకు పోవడానికి అధికార్లు, పోలీసులు వచ్చి కూచున్నారు.

పన్నెండు గంటలు దాటినా జగన్నాథం భోజనానికి రాలేదు. రత్తమ్మ అతనికోసం యెదురుచూస్తూ భర్తదగ్గర కూచుంది.

వెంకయ్య పెళ్లిళ్ల గొడవ యెత్తాడు. "సుసీలకు యిచ్చే యెకరం యెలాగూతప్పదు గదా! ఆ యెకరం జగన్నాథం అత్తవారినుండి రాబట్టాలి" అన్నాడు.

రత్తమ్మ యేమీ సమాధానం చెప్పలేదు. ఆమె అన్యమనస్కురాలై వుంది.

వెంకయ్య చికాకుతో మళ్లీ ప్రశ్నించాడు. ఆమె యేమో చెప్పబోయింది. జగన్నాథం వచ్చి తండ్రి మంచం దగ్గర నిలబడ్డాడు.

రత్తమ్మ లేచి "ముందు భోజనం చెయ్యి బాబూ! తరువాత మాట్లాడుదువుగాని రెండు ఝాములు దాటింది." అంది.

కానిజగన్నాథం తల్లిమాటలు విన్నట్టులేదు.

"యకరానికి పదిహేను బస్తాలు చొప్పున యిమ్మంటున్నారు" అన్నాడు తండ్రివంక చూస్తూ.

ఆఁ అని నోరుతెరచాడు. వెంకయ్య అతని కళ్లు జ్యోతుల్లాగా అయ్యాయి.

"పదిహేను బస్తాలు వాళ్లు పోసుకుపోతే మకం యేమి తింటాం" అంది రత్తమ్మ నోటిమీద చేయివేసుకొని.

వెంకయ్య వుద్రేకంతో యేమో మాట్లాడబోయాడు. అతనికి దగ్గుతెరవచ్చింది. కొంచెం తమాయించుకొని "వూళ్లోవాళ్లు యేమంటున్నారు" అన్నాడు.

జగన్నాథం వెంటనే సమాధానం చెప్పడానికి సంకోచించాడు.

వెంకయ్య మళ్లీ ప్రశ్నించాడు. "యేమనున్నారురా! మాట్లాడవేం." అన్నాడు.

జగన్నాథందృష్టి తల్లివైపుకు పోయింది. ఆమెకూడా సమాధానంకొరకు నిరీక్షిస్తున్నదానివలె అగుపించింది. అతను నెమ్మదిగా యిలా ప్రారంభించాడు:

"యేముందిచెప్పడానికి! బెజవాడనుండి వెంకటరత్నంవచ్చాడు. సావుకారురామయ్య, కంట్రాక్టరు చంద్రయ్య, ముగ్గురు కలసి రైతుల దగ్గరవున్న ధాన్యమంతా యకరానికి పదిహేను బస్తాల కాడికి గవర్నమెంటుకు వప్పజెప్పాలని నిర్ణయించారు. నన్ను వెంకటరత్నం పిలిచి మనవంతు 75 బస్తాలు యివ్వాలని యీ చీటి యిచ్చాడు" అంటూ జగన్నాథం తన చేతిలోవున్న చీటిని తండ్రిమంచం మీద పెట్టాడు.

వెంకయ్య వయస్సులో కొంచెం పెద్దవాడేఅయినా వుత్సాహం అతనిలో వుట్టిపడుతూ వుండేది. 32, 42 స్వాతంత్ర్యోద్యమాల్లో అతను ప్రథమ శ్రేణిలో నిలబడ్డాడు.

(మిగతా 11వ పేజీలో)

ప్రజాస్వామికం వైపు

ఉత్తర కొరియాలో "రష్యన్ కీలుబొమ్మ ప్రభుత్వ మొకటి స్థాపింపబడిందని ఒక "అమెరికను ఉన్నతాధికారి" చెప్పినట్లుగా ఫిబ్రవరి 16 వ తేదీన అసోసియేటెడ్ ప్రెస్ ఒక వార్త ప్రకటించింది. ఆ ప్రభుత్వం ఒక రెండు నెలలు, రాజ్యాంగాన్ని, సైన్యాన్ని కూడ యేర్పాటు చేసిందట. ఉత్తర కొరియా ప్రజాసంఘ అధ్యక్షుడు దీన్ని పచ్చి అబద్ధమని ఖండించాడు. దక్షిణ కొరియాలో అమెరికా కీలుబొమ్మగా వుండే ఒక అభివృద్ధి నిరోధక ప్రభుత్వాన్ని స్థాపించడానికి జరుగుతున్న కుట్రలను కప్పిపుచ్చడానికి పుట్టించబడిన "కట్టుకథ" అని ఖండించాడు. దేశాన్ని విభజించి కొరియాను వలస దేశంగా మార్చడానికి అమెరికను సామ్రాజ్యవాదులు కుట్రలు పన్నుతున్నారన్నాడు. ఒక స్వతంత్ర ఐక్య ప్రజాస్వామిక కొరియాను స్థాపించుకోవాలనే ఉత్తర, దక్షిణ ప్రాంతాలకు చెందిన కొరియను ప్రజలు వాంఛిస్తున్నారని కూడ ఆయన అన్నాడు. అదే రోజున అమెరికను బ్రాడ్‌కాస్టింగ్ విలేఖరి కొరియాలో అమెరికను సైన్యాలు ట్రెంచీలు త్రవ్వుతున్నాయనీ, తుపాకులుంచే యిండ్లు నిర్మించుతున్నారనీ చెప్పాడు.

కొరియా దూర ప్రాచ్యంలో కీలక స్థానంలో వున్న ద్వీపకల్పము. మంచూరియా, జపానులను కలిపే వారధి. అందువల్ల యుద్ధానంతరం అమెరికను సామ్రాజ్యవాదులు కొనసాగిస్తున్న సామ్రాజ్య విస్తరణ కార్యక్రమంలో కొరియా కీలక స్థానమాక్రమించుతోంది. కొరియా ప్రస్తుత స్థితికిదే కారణం.

యాల్టా సమావేశం కొరియాను స్వతంత్ర దేశంగా చేయడానికి అంగీకరించింది. జపాను ఓటమి తరువాత సోవియటు సైన్యాలు ఉత్తర కొరియాను, అమెరికను సైన్యాలు దక్షిణ కొరియాను ఆక్రమించాయి. 1945 డిసెంబరులో జరిగిన మాస్కో సమావేశంలో "ఆర్థిక పరిపాలనా వ్యవహారాల శాశ్వతి సహకారం కోసం" అమెరికను, సోవియటు సైన్యాల ప్రతినిధులు సోవియటు-అమెరికా సంయుక్త సంఘమొకటి యేర్పడాలని నిర్ణయించడం జరిగింది. కాని మొట్టమొదటి సమావేశాల్లోనే అమెరికను సైన్యాధ్యక్షుడైన జనరల్ హాడ్జెస్ పూర్తిగా సోవియటు వ్యతిరేక ధోరణి నవలంబించాడు. అందువల్ల ఆ సంయుక్త సంఘం నిరుపయోగమైంది. తత్ఫలితంగా ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య ప్రతిష్టంభన యేర్పడింది 1946 మేలో సమావేశాలు వాయిదా వేయబడిన తరువాత యింతవరకు తిరిగి కలుసుకోనే లేదు.

కొరియా ప్రజల

అమెరికను ఆక్రమణకు పూర్వమున్న "కొరియా ప్రజా సంఘాన్ని" రద్దుచేసి అమెరికను సైన్యాలు మిలటరీ ప్రభుత్వాన్ని స్థాపించాయి. పదకొండుమంది కొరియనులతో కూడిన ఒక సలహాసంఘం యేర్పాటు చేయబడింది. వీరందరూ జపానుతో చేరిపోయి విద్రోహం చేసిన ధనిక భూస్వాములు, పెట్టుబడిదారులు. దీని తరువాత 1946 ఫిబ్రవరిలో యీ సలహాసంఘాన్నే 'కొరియా ప్రజాస్వామిక ప్రతినిధుల సభ' అనే పేరిట పునర్నిర్మించారు. ఈ ప్రజాస్వామిక సభకు సిన్‌మాన్‌రీ అనే 72 యేండ్ల వృద్ధుణ్ణి అధ్యక్షుడుగా పెట్టారు. ఈ పెద్దమనిషి 42 సంవత్సరాలు అమెరికాలో గడపిన తరువాత ఒక అమెరికను విమానంలో సుఖంగా కొరియాలో దిగాడు. మితవాదనాయకుడైన కిమ్‌కూ యీ సభకు ఉపాధ్యక్షుడు. ఈ ప్రజాసభ ప్రజల్లో పూర్తిగా అపఖ్యాతి పాలయింది. అందువల్ల దాన్ని 90 మంది సభ్యులతో కూడిన 'ప్రొవిజనల్ లెజిస్లేటివ్ కాన్ఫరెన్సు' (తాత్కాలిక రాజ్యాంగసభ) అనే పేరిట పునర్నిర్మించారు. ఈ 91 మందిలో సగం మందిని అమెరికను ఆక్రమిత సైన్యం నియమిస్తుంది. మిగతా వారు యెన్నికలమూలంగా యెన్నుకోబడతారు. అమెరికను సైనిక ప్రభుత్వం యీ రాజ్యాంగసభ రాజ్యాంగాన్ని తయారుచేసి పెట్టింది. ఈ సభ ఆ సైనిక ప్రభుత్వానికి బాధ్యత వహిస్తుంది.

ఈ రాజ్యాంగసభను రద్దుచేసే హక్కు సైనిక ప్రభుత్వానికుంది. అమెరికను తోడ్పాటుతో మితవాద ప్రభుత్వాన్ని స్థాపించడానికి లిబరల్-వామపక్షాలకు చెందినవారు ఉత్తర కొరియాకు పారిపోయారు. అమెరికను ఆక్రమిత సైన్యాలు యెన్ని దౌర్జన్య పద్ధతులు అవలంబించినా, కార్మికులను యెంతవరకు నిర్బంధించినా సమ్మెలాపలేకపోయారు. అమెరికనుల దౌర్జన్యాన్ని నిరసిస్తూ సమ్మెలు, ప్రదర్శనలు జరుగుతూనే వున్నాయి. ఈ ప్రాంతాల్లో శాంతిభద్రతలు లేదు. అనేక కల్లోలాలు ప్రారంభమయ్యాయి. "న్యూపోస్టు" పత్రికలో వ్రాస్తూ పెప్పర్ మార్టిన్ అనే ఆయన దక్షిణకొరియాను "పోలీసు రాజ్యం"గా వర్ణించాడు. హ్యూడేన్ అనే అమెరికను విలేఖరి దక్షిణకొరియాలో ఫాసిస్టు పరిపాలన జరుగుతోందన్నాడు. అర్థికంగా మాచేతుల్లో వున్నదనే అమెరికన్లు పూర్వం జపానుకు సంబంధించిన ఆస్తిపాస్తులను, అధికారాన్ని తమ చేతుల్లోకి తీసుకున్నారు.

ఉత్తర కొరియాలో సోవియటు సైన్యాలు ప్రవేశించగానే చేసిందేమిటి? అచ్చట సైనిక ప్రభుత్వాన్ని స్థాపించలేదు. డాక్టర్ ల్యూ అధ్వర్యాన యేర్పడిన 'కొరియను ప్రజాసంఘం, నే దాన్ని రష్యను సైన్యాలు గుర్తించాయి. అనేక మితవాద, ప్రజాస్వామిక, రాజకీయ పార్టీలు కలిసి మొత్తం 38 పార్టీలు యీ 'ప్రజాసంఘం' లో వున్నాయి. 1946 మార్చిలో ఒక వ్యవసాయ సంస్కరణ ప్రవేశపెట్టబడింది. ఈ వ్యవసాయిక విప్లవ ఫలితంగా యిదివరలో నూటికి 72 మందిగా వున్న కౌలుదార్లకు భూమి మీద హక్కు లభించింది. జపానుకు చెందిన పరిశ్రమలలో 8...

సైన్యాలు కొరియను ప్ర...
1946 నవంబరు 3 వ ...
...గాయి ...రాజ్యాంగ స...
ప్రభుత్వ పరిపాలనా ని...
పురుషులకు సమాన...
35 యేండ్ల కిమూవ్‌సం...
సభకు అధ్యక్షుడు. ...
ఘుకునోద్యమనా...
అనేక సంవత్సర...
గొరిల్లాపోరాటం ...
అంతటికీ ఎన్నికలు జ...
యను నాయకులనోడి...
ప్రభుత్వాని కధ్యక్షు...
వచ్చి

ఉత్తర, దక్షిణ ...
డిన ప్రతిష్టంభన ఐక్య...
నికి అడ్డుతగిలింది. కొ...
కను, సోవియటు సైన...
లని, అప్పుడు కొరియ...
వ్యత్తును నిర్మించుకో...
బరులో సోవియటు...
చారు. కాని అమెరిక...
బడి, ఒత్తిడి వుపదా...
సమితిచే సైన్య...
కాలపరిమితి లేక...
చింది మిత్రరాజ్య...
ప్రతినిధులను కూడ ఆ...
యటు సూచనను అవె...
చేసాడు సోవియటు...
చేయకుండా అమెరి...

సమస్యను పరిశీలించడ...
కలు జరపడానికి ఒక...
లని సూచించాడు
పోల్యాడో, ఫ్రాన్సు...
యీ కమిటీలో వుంటా...
అమెరికా చెప్పినట్లు ...
ప్రతినిధి కె. పి. యస్...
అధ్యక్షుడు.ఒక గాలిదె...
ధికారాన్ని యీ కమి...

ప్రాతినిధ్య రష్యను
...ల కప్పగించాయి
...న ఎన్నికలు జరి
...భ నిర్మించ బడింది.
...నాలలో స్త్రీలకు
...క్కు లివ్వబడ్డాయి
...గ ఈ రాజ్యాంగ
...ముఖ జనాను ప్రతి
...దేశాంది వ్యక్తి.
...నుకున్న్యారికరంగా
...జరాధను కొరియా
...వితే, దక్షిణ కొరి
...చి ఐక్య కొరియను
...గా యెన్నుకోబడ

...ంతాలమధ్య ఏర్ప
కొరియా నిర్మాణా
...రియానుండి అమెరి
...లు నిష్క్రమించా
...ు ప్రజలే తమ భవి
లరనీ 1917 సెప్టెం
పతినిసులు సూచిం
...ప్రభుత్వం పలుకు
...గ్గించి మిత్రరాజ్య
...ణి సమస్యను
వాయిదా వేసిం
సమితిలో కొరియను
...ప్పానించాలన్న సోవి
...రికను ప్రతినిధి వీటో
అసమ్మతిని లెక్క
...ం ప్రతినిధి కొరియను

దున సోవియటు యీ కమిటీని నిషేధించింది. సోవియటు ఆక్రమిత ప్రాంతమైన ఉత్తర కొరియాలోకి ఈ కమిటీని రానివ్వలేదు. జనవరి 8 వ తేదీన అమెరికన్ ఆక్రమిత ప్రాంతంలోని 'సియోల్' అనే పట్టణానికి యీ కమిటీ వెళ్ళినప్పుడు కార్మికులు సమ్మెలు చేశారు. పత్రికలన్నీ కమిటీని తీవ్రంగా విమర్శించాయి ఫ్యుంగ్ యాంగ్ వంటివారుకూడ అసమ్మతి తెలిపారు సైన్యాలన్నీ నిష్క్రమించాలన్న వారి నందరినీ అరెస్టు చేయుంచి జనరల్ హాడ్జెస్ అప్పటు శాంతి నెలకొల్పనున్నాడు కమిటీ వచ్చిన రోజున ఒక్క సియోల్ లోనే 400 మంది అరెస్టు చెయ్యబడ్డారు. అమెరికా పలుకుబడి క్రింద పనిచేసే మిత్రరాజ్య సమితి కొరియాలో అమెరికను సైనిక ప్రభుత్వ యాజమాన్యాన ఎన్నికలు జరపాలన్న సూచనను కొరియను ప్రజలు యెంతో అసహ్యించుకున్నారు కోపోద్రిక్తులయ్యారు ఈ ఎన్నికలు కొరియాను రెండుగా చీల్చడానికే ఉపయోగపడతవని దక్షిణ కొరియను రాజ్యాంగసభ అధ్యక్షుడైన కిమ్-కియూ-సాక్ కూడ వ్యతిరేకించారు అయితే ఈయన వ్యతిరేకత మాత్రం ప్రజల్లో పలుకుబడి సంపాదించు కోడానికి మాత్రమే అమెరికను విలేఖరుల వార్తల ప్రకారమే దక్షిణ కొరియాలో కలహాలు హెచ్చు పెరిగిపోతున్నాయనీ, అనేక మంది వాటిలో చచ్చిపోతున్నారనీ తేలుతున్నది వీటి

ప్రరోగమనం

...నికి, అప్పటు ఎన్ని
...కమిటీని నియమించా
ఆస్ట్రేలియా, చైనా,
ఫిలిప్పీను దేశాలు
...యి. ఈ దేశాలన్నీ
...నే దేశాలే. భారత
మీనన్ యీ కమిటీకి
...వ్యయ నిర్ణయా
...టి భగ్నం చేస్తున్నం

నణచడానికి అమెరికను సైన్యాలు ప్రయోగించ బోతున్నదట. ఈ దుశ్చర్యలను సమర్థించుకోడానికిగాను ఉత్తర కొరియాలో రష్యను కీలుబొమ్మ ప్రభుత్వమేర్పడిందనే కట్టుకథ ప్రచారం చేయబడుతోంది మరోప్రక్క ఉత్తర కొరియాలో ఆర్థిక పునర్నిర్మాణ ప్రణాళికలు వేయబడుతున్నవి ప్రజాసైన్యం నిర్మించబడుతోంది.

అమెరికా చాల చిక్కులో పడింది. కొరియానుండి సైన్యాలను విరమించేదుకు అమెరికాకు దమ్ములులేవు అమెరికను సైన్యాలు విరమించబడితే అమెరికను అధికారాన్ని త్రోసిపుచ్చి కొరియను ఐక్య ప్రజాప్రభుత్వ మేర్పడుతుంది. అప్పుడు దక్షిణకొరియాలోని అమెరికను బంట్లు యేమీ ప్రతిఘటించలేరు. ప్రజలు ప్రజాప్రభుత్వంవేపు మొగ్గుతారు, అమెరికా అక్కడ సైనిక ప్రభుత్వంతో పరిపాలన సాగించినంతకాలం అది నిరంకుశ ప్రభుత్వమనీ, కొరియను సమస్యలలో జోక్యం కల్గించుకొంటున్నదనీ, కొరియను ప్రజలు భావిస్తారు అందువల్లనే అమెరికా మిత్ర రాజ్యసమితి కమిటీ తతంగం నడిపింది

('చైనా డైజెస్ట్' నుండి)

టోపీవాలాల టోపీలు

ఏప్రిల్ 22 వ తేదీన "మార్చ్"(ఇంగ్లీషు వారపత్రిక)ఢిల్లీవిలేఖరి ఇలావ్రాస్తున్నాడు.

"చేపతోలుతో చేయబడ్డ గాంధీటోపీ ఈ మధ్య ఫాషన్ అయింది.

"గాంధిటోపీ దేశభక్తికి పూర్వం చిహ్నం. బీదలకు ధనికులకు మధ్య విభేదం కన్పించకుండా వుండేందుకు గాంధీజీ దీనిని కనిపెట్టారు. ఇండియా స్వాతంత్ర్య చిహ్నంగా చాలసంవత్సరాలుగా అది వుంటూవచ్చింది ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చింది. కాని గాంధిజీ తొలగించ దలచిన విభేదాలు తిరిగి తలయెత్తుతున్నాయి.

ప్రస్తుత ప్రభుత్వం, గాంధిటోపీవాలాల ప్రభుత్వం గనుక, ధనికులింకా గాంధి టోపీలు ధరిస్తున్నారు

"కాని తమడబ్బు" హోదాను చూపించడానికి ఖరీదైన చేపతోలు టోపీలను ధరిస్తున్నారు

"రాంకిన్స్(అమెరికాబట్టలపరిశ్రమ)లో తయారైన ఖద్దరు బట్టలు ధరించే ఒక పెద్ద మనిషిని నేనెరుగుదును"

* * *

దివాన్ చమన్‌లాల్ టర్కీకి రాయబారి హెలెన్ చమన్‌లాల్ ఆయనగారి భార్య అంకారాలోని తమ క్రొత్త రాయబార కార్యాలయాన్ని అలంకరించడానికి 80 వేల రూపాయలుపెట్టి Curiosను హెలిన్ చమన్‌లాల్ కొంది

ప్రభుత్వ ఆర్థికశాఖ, ఇంత ఖర్చుపెట్టమని ఎవరు ఉత్తర్వు ఇచ్చారని ప్రశ్నించింది ఎంత గర్వం ఇలా అనడానికి! ఆడిట్ డిపార్టుమెంటుకూడా అదేరకంగా వోచర్లు అడిగింది. ఎంబసీ పొంగరుబోతున్న, ఈ రెండు శాఖల వ్యక్తులుకూడా దిగివచ్చి నోరు మెదపకుండా వుండకపోతే, తగిన ఫలితం అనుభవిస్తారుసుమా అని బెదిరించబడ్డారు

కారు డ్రైవరుకు 50 రూబుల్సు (సుమారు 175 రూపాయలు) ధర్మంగా ఇచ్చాడు ఒక ఇండియా రాయబారు. దానికి ఆయన కార్యదర్శులలో ఒకరు అభ్యంతరం చెప్పారు ఫలితం, అతణ్ణి ఇంటికి పంపివేశారు.

800 రూపాయలు పుచ్చుకొనే వ్యక్తులు ఇంటి అద్దెకు 1200 రూపాయలు అడుగుతున్నారు. ఇండియా ధనికదేశం! ఈమాత్రం స్వల్ప మొత్తాలు భరించలేదూ!! లెక్కైన ఖర్చుకు కేంద్రశాసనసభ ఆర్థిక కమిటీ అనుమతించాలి కాని విదేశాలలోని రాయబారుల విషయంలో అలా గాదు

రాజుగారి సివిల్ లిస్టులాగా, ఈరాయబారుల ఖర్చు విషయమై శాసన సభలో వోటింగ్ వుండదు.

విడుదలైన వెంటనే అరెస్టు.

గుడివాడ తాలూకా లింగవరం గ్రామానికిచెందిన మాజీ కృష్ణాజిల్లాయువజన సంఘాధ్యక్షులైన దశరథరామిరెడ్డిగారు మొదలైన 11 మందిని లోగడ ప్రభుత్వం డిటెన్యూలుగ పంపింది. హెబియస్‌కార్పస్ పిటీషన్ పెట్టుకోగా హైకోర్టు ప్రభుత్వచర్య అక్రమమని తీర్పుచెప్పి వారిని విడుదల చేయమంది కాని వారిని తిరిగి అరెస్టు చెయ్యమని మద్రాసు ప్రభుత్వం క్రొత్తవారంటుపెట్టి వారి నరెస్టు చేయించింది.

మావిలేఖరి (10-5-48)

విద్యార్థి కార్యకర్తల అరెస్టులు

పెనమలూరు :

కాల్పుల అనంతరం రోడ్డువెంట పోతున్న అపరాధానికిగాను, కృష్ణాజిల్లా విద్యార్థిఫెడరేషన్ కౌన్సిలు సభ్యులు యం. సుందరరావు గారిని, ఇంకా ఎటువంటి సంబంధం లేనటువంటి ఉప్పులూరు వాస్తవ్యులను 18–4–48 న అరెస్టుచేశారు. అరెస్టుఅయిన 10 మంది కాక ఇంకా అరెస్టువారంట్లు 30 మంది రైతులపైన, గ్రామ కమ్యూనిస్టు నాయకులపైన ఉన్నట్లు తెలుస్తోంది.

వెల్దిపాడు :

ధాన్యసేకరణకు పశుబలప్రయోగం జరిగిందట. గన్నవరం తాలూకా రైతుమహాసభ జరుగుతుండగా శాంతిభేరిట మలబారుస్పెషల్ పోలీసు (ఎమ్. యస్. పి) ని దింపి, ముందర 300 మందికిపైగా అరెస్టుచేసి చివరకు 66 గురిని లారీలలో ఎక్కించుకు తీసుకుపోయారట. తీవ్రంగా లాఠీఛార్జి చేయటంవల్ల అనేకులకు ప్రమాదకరమైన గాయాలు తగిలినట్లు తెలుస్తోంది. 22–4–48 న చుట్టంచూపుగా అక్కడకు వెళ్ళిన లక్ష్మారాయుడు, (గన్నవరం విద్యార్థిసంఘ కార్యదర్శి) జానకి రామయ్య అను విద్యార్థులను అరెస్టుచేసి ఇంతవరకు వదలనట్లు తెలుస్తోంది. ఉంగుటూరు విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి కంగినేని వెంకటేశ్వరరావుగారిని, యం. సుబ్రహ్మణ్యంగారిని (కాంగ్రెసు విద్యార్థి) వెల్దిపాడులో అరెస్టుచేసి ఇంతవరకు వదలకుండా జైలులో అనేక కష్టాలకు గురిచేస్తున్నారని తెలుస్తోంది. ఈ విషయాలను విని భరించలేక కంగినేని వెంకటేశ్వరరావుగారి నాయనమ్మ ప్రాణాలు వదిలిందని మా విలేఖరి తెలియబరుస్తున్నాడు.

కాకినాడ :

తూర్పుగోదావరిజిల్లా విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులైన తిల్లాప్రగడ సత్యనారాయణ గారిని మే దినోత్సవాల సందర్భంలో అరెస్టుచేసి డిటెన్యూగా తీసుకువెళ్ళారు. క్రిందటి 'నవయుగ' లో "వచ్చేసిన స్వాతంత్ర్యం" అనే వ్యాసాన్ని రచియించిన పొన్నాడ సుబ్బారావుగారి పైన, ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ మాజీఅధ్యక్షులైన మేకా పట్టాభిరామయ్యగారి పైన వచ్చేసినస్వాతంత్ర్యప్రభావం పడటంవల్ల డిటెన్యూలుగా తీసుకు పోబడ్డారు. డాక్టర్లందరు ఆరోగ్యంసరిగాలేనందున విడుదల చేయమని కోరడంవల్ల మేకా పట్టాభిరామయ్య గారిని విడుదల చేసినట్లు తెలుస్తున్నది.

అంతర్వేదిపాలెం : 7-5-48

1—5—48 వ తేదీన రాజోలుతాలూకా మల్కిపురంలో మేడేదినోత్సవం జరుగుచుండగా సి. ఐ. డి పోలీసు స్త్రీలను దుర్భాషలాడితే ప్రజలు వాడికి బుద్ధిచెప్పారు. ఆ సంఘటన పేరుపెట్టి 6–5–48 న రిజర్వుపోలీసుల సాయంతో ఆంధ్రరాష్ట్ర యువజన ఫెడరే

ఆవీ - ఈవీ

షన్ కౌన్సిలు సభ్యుడు దంతులూరి జగన్నాథ రాజుగారిని అరెస్టుచేశారు. రాజోలుతాలూకా అంతటా గ్రామాలలో వ్యవసాయకూలీలపై పోలీసులు పాశవికచర్యలు చేస్తున్నారని తెలుస్తోంది.

రాజమండ్రి : 2-5-48

తూర్పుగో॥ జిల్లా విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం కామ్రేడ్ వి. రామారావుగారి అధ్యక్షతను 5, 6 తేదీలలో రాజమండ్రిలో సమావేశమై వేసవి సెలవుల కార్యక్రమాన్ని నిర్ణయించినారు.

జిల్లావిద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు కామ్రేడ్ తిల్లాప్రగడ సత్యనారాయణ, కామ్రేడ్ పొన్నాడ సుబ్బారావు గారలను మద్రాసు ప్రభుత్వం అరెస్టుచేసి డిటెన్యూలనుగా తీసుకొని వెళ్ళడాన్ని తీవ్రంగా నిరసిస్తూ, వెంటనే వారిని విడుదలచేయాలని కార్యవర్గం తీర్మానించింది.

కమ్యూనిస్టు దినపత్రిక 'ప్రజాశక్తి' మాభూమి నాటకము, సీతారామరాజు బుర్రకథలపై నిషేధాలను తొలగించి పత్రికా వాక్స్వాతంత్ర్యాలను కాపాడి కాంగ్రెసు సాంప్రదాయాలను నిలబెట్టుమని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ మరొకతీర్మానం చేసింది.

కమ్యూనిస్టుల వేట

దివితాలూకా అంతటా, యింకా అనేక చోట్ల కమ్యూనిస్టు ప్రదర్శనాలపై, సభలపై 144 వ సెక్షన్ జారీచేయబడింది. "ప్రజాశక్తి" "మాభూమి" లపై ప్రభుత్వం విధించిన నిషేధాన్ని తొలగించాలని దివితాలూకా హరిపుర గ్రామస్తులు జరిపిన ప్రదర్శన సందర్భంలో 29 మందిని అరెస్టుచేశారు. గుంటూరు జిల్లాలోని జూపూడి, గోళ్ళమూడిపాడు మొదలైన నాలుగు గ్రామాలపై పోలీసులు దాడిచేసి కమ్యూనిస్టులని పేరుపెట్టి కొందరి అమాయక రైతులను అరెస్టుచేశారు. శెహభాష్! కుక్కను చంపేటప్పుడు దాన్ని పిచ్చికుక్కని పిలవమన్నారు. కాటూరులో పోలీసులకు వార్తలు జేరవేస్తున్న గ్రామమునసబును కొట్టారనే మిషమీద 65 మందిని అరెస్టుచేశారు. గుంటూరులో ప్రజాశక్తి విలేఖరియైన టి. వి. కృష్ణ గారిని అరెస్టుచేసి డిటెన్యూగా తీసుకవెళ్లారు. పోలీసులకు ఈ ఘటననుగురించి ఆచోకీ తెలుపనందుకు లోగడ ప్రజాశక్తి అమ్మే యిద్దరిని జైల్లోపెట్టి సర్కిల్ రెడ్డి తీవ్రంగా కొట్టాడు. మలబారులో కమ్యూనిస్టులనణచడానికి కొత్త పోలీసు స్టేషనులు, చేతిబాంబుమిలిటరీని యేర్పాటుచేసింది ప్రభుత్వం. ప్రభుత్వాన్ని పోలీసుల కప్పగించి మంత్రులు సింహాసనాలు దిగుతారా ?

కాటూరు : 10-5-48

గ్రామంలో, ఎమ్. ఎస్. పి ప్రవేశించి రెండురోజులనుంచి బయటనుండి గ్రామంలోనికి గ్రామంనుండి బయటికి రానీయటంలేదు. ఎప్పుడూ 24 మంది కరుణ్యాలయములలో వున్నది. మున్సబు సంబంధీకులకు మాత్రం చీట్లుఇచ్చి తిరగనిచ్చారు. నిన్నటివరకు 9-5-48 ‍100 ఎమ్. ఎస్. పి. ఉన్నది ఇండ్లలో జొరబడి జాడీలు, పాత్రలు, పెట్టెలుసైతం పగలగొట్టి రజాకార్లను మరపించారట. కమ్యూనిస్టు శబ్దం వినిపించినా, అనుమానమున్నా, వారిఇళ్ళలో ఒక్కగింజకూడా లేకుండా ధాన్యసేకరణ చేస్తున్నారు. పశువులకు నీళ్ళుకూడా పెట్టుటకు ప్రజలను ఇండ్లనుంచి బయటికి రానివ్వలేదు. కాలకృత్యాలు స్త్రీలందరూ ఇళ్ళలోనే. పాలేళ్ళను రైతు, కూలీనాయకుల భోగట్టాఇవ్వమని విపరీతంగా కొట్టారు.

పాలెగాడు కొండయ్యతోపాటు వి. స్వామి జైలుకేగి తంతో ఆతని ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింది ఎముకలాంటి' అతని శరీరం కుష్కించి శల్యాలు మిగిలాయి

తనకు ఓపిక లేకపోయినా పూర్వ పరిచయాలనుబట్టి వెంకయ్య యెన్నికలలో పాల్గొన్నాడు ఆ సంరంభంలో చక్రపాణి ఎర్ర జండా పట్టుకు తిరుగుతూంటే ఆ జండా పీకి పారేసి వుగ్రుడై పసివాడైన చక్రపాణిని వాలుగు తన్నాడు

అలాగే యువజన సంఘాలలో తిరుగుతున్న జగన్నాధాన్ని పిలిచి కమ్యూనిస్టులతో కలసి తిరిగితే వాకిట్లోకి రావద్దని మందలించాడు.

ఫిర్కా గ్రామాలన్నీ తిరిగి ప్రచారం చేసాడు. రైతులుసుఖపడాలంటే కాంగ్రెసుకే ఓట్లివ్వాలని మైకుఫోనులోపదే-పదే చెప్పేడు.

జగన్నాధం యిచ్చిన చీటీ అతనికి అశని పాతంవలె తాకింది.

వెంకయ్య యేమీ మాట్లాడలేదు. అతను మంచంమీద వత్తిగిలి రెండోవైపుకు తిరిగి పడుకున్నాడు.

రత్తమ్మ విస్తుపోయింది కాని ఆమె తన ఆవేశాన్ని ఆపుకోలేక "పీకే పలికిన నోరు బిడ్డలుకారు. యెక్కడ దొంగలకు నమ్మం కూడా 75 బస్తాలు. వాడికే గొడ్డుబోతు కెళ్ళి. "పూరు - యీపూరు అగుక్కతిని యీనాటికి పెద్ద నాయకుడేయ్యాడు. యిల్లా! వాకిలా! యేమైనా చెప్పతాడు గతిమాలిన కుక్క. అయినా ఒకర్ని యెంగకనాలి! మీబాబే వాడికి కాళ్లు పెచ్చాగ

(7 వ పేజీ తరువాయి)

ఆరుకాలం రెక్కలు, ముక్కలుచేసి పండించిన 75 బస్తాలు వాళ్ళకు కుమ్మరించి మన 'మేమైపోవాలి" అంటూండగానే ఆమెగొంతు గద్గదమైంది. పమిటతో కళ్లుతుడుచుకొని-పక్కకు తిరిగి ఒక సారి చీది వేసింది

ఖిన్నుడై నిలబడివున్న జగన్నాధంవైపు చూచి "నాబాబూ! పొద్దుతిరిగిపోయింది. కాళ్లు కడుక్కో భోజనం పెడతాను "అంటూ వంటయింట్లోకి వెళ్ళింది

జగన్నాధం చెంబుతో నీళ్లుతీసుకొని వాకిట్లోకి వచ్చాడు. యెదురుగా పోలీసులు ప్రత్యక్షమయ్యారు.

వెంకటరత్నం ఆఫీసరును వెంటపెట్టుకొని రోగి మంచం దగ్గరకు వెళ్ళాడు

మాటా - మంతీ లేకుండా చూస్తూవున్న వెంకయ్యను వుద్దేశించి "యేం వెంకయన్నా! ప్రభుత్వం మంది. ధాన్యం కావాలని మీవాకిట్లోకివచ్చాం. యిరుగో ఆఫీసర్లు. నీవంతు 75 బస్తాలు నిర్ణయించాం. అభ్యంతరం చెప్పకుండా యిచ్చేయి."అన్నాడు వెంకయ్య వంక చూస్తూ

వెంకయ్య వెంటనే సమాధానం చెప్పలేదు. అతనికి దగ్గుతెర వచ్చింది. రెండు నిమిషాలు తమాయించుకొని "వెంకటరత్నం బాబూ మాబోటిబీదా-బిక్కినియేడ్పించడంఎందుకు? వందలాది బస్తాలు పండించే భూస్వాములున్నారు. వేలబస్తాలు నిలవచేసిన వ్యాపారస్తులున్నారు. మానోటికాడ కూడు పడగొట్టకపోతే-వాళ్లనుండి తీసుకోరాదూ" అన్నాడు

వెంకటరత్నం సమాధానం కోసం తడుముకున్నాడు.

జగన్నాధం వెంటనే "వాళ్లు లంచాలు యిస్తారుగా! వాళ్లనెందుకు అడుగుతారు?" అన్నాడు వుద్రేకంతో

వెంకటరత్నం ఆఫీసరువైపు చూచాడు, ఆఫీసరు జగన్నాధాన్ని "నోరుముయ్యి" మని దబాయించాడు.

వెంకయ్య గట్టిగా "మాకు పండిన గింజలు మాకేచాలవు. ఒక్క గింజకూడా మేము యివ్వలేము. అవతలికి పొండి" అన్నాడు.

వెంకటరత్నం పోలీసులవైపు సౌంజ్ఞచేశాడు. పోలీసులు ధాన్యపు పురిపై యెక్కుతూంటే జగన్నాధం అడ్డు తగిలాడు. పోలీసులు అతని రెక్కలు విరిచికట్టి అరెస్టుచేశామని తీసుకుపోయారు

వెంకయ్య ఆవేశం పట్టలేక పోయాడు అమంచంమీద లేచి కూచుని,

"ఒరే మీముండా ముయ్యా, మీరేం కాంగ్రెసు వాళ్లురా! కాదు. దయ్యాలు మనుషులు బతికి వుండగానే పీక్కుతినే 'నాజీలు' నాబిడ్డను వదలండి-వదలండి" అంటూ లేవబోయాడుకాని తూలి ముందుకుకూలబడ్డాడు

రత్తమ్మ కంగారుగా పరుగెత్తుకువచ్చింది కాని పట్టుచిక్క లేదు.

వెంకయ్యనోటివెంట రక్తం ప్రవహించింది. రత్తమ్మ నెమ్మదిగా అతని తలయెత్తి పట్టుకుంది. వెంకయ్య ఆమె ముఖంలోకి తన ఆఖరు చూపులు చూచాడు

రత్తమ్మ నేలమీదపడి నాయిల్లు వల్లకాడు చేశారు అంటూ తలబాదుకుంది

ఈవిధంగా పెట్టుబడిదారులు తయారుచేయించే సరుకులన్నిటిపైన ప్రభుత్వం కంట్రోళ్లు ఎత్తివేయించింది -ప్రజలను నిలువుదోపిడి చేసి హెచ్చుధరలకు అమ్ముకోడానికి పూర్తిస్వేచ్ఛనిచ్చింది కాని రైతులు పండించే ధాన్యం ధరలను కంట్రోలు చేస్తూంది. భూస్వాములు, నిల్వ వ్యాపారస్తుల వద్దనున్న లక్షలకొలది బస్తాలనువదలివేస్తోంది. వాళ్లు దొంగ

(2 వ పేజీ తరువాయి)

మార్కెటులో విపరీతధరలకు అమ్మి ప్రజలను దోచుకుంటున్నారు.

కాంగ్రెసు ప్రభుత్వం రైతాంగం పైకి పోలీసులను వుసికొల్పుతూంది. కంట్రోలుధరకంటే కూడ తక్కువ ధరకు ధాన్యాన్ని ఎత్తుకుపోతూంది. కాంగ్రెసు ప్రభుత్వం యీవిధంగా భారాన్ని అంతనూ రైతులనెత్తిపై వేస్తూంది. పెట్టుబడిదారీవర్గం ప్రజలను దోచుకోడానికి సహాయపడుతూంది.

ఈ పెట్టుబడిదారీ ప్రభుత్వానికి తాబేదార్లుగా పనిచేసి రైతాంగానికి ద్రోహంచేయమనే ఆచార్య రంగా నేటి ఉపదేశం కాకానిలాంటివారిచే సి ఐ డి. పనిచేయించడమే ఆంధ్ర కాంగ్రెసు తీర్మానం అంతరార్థం.

యుద్ధం వస్తే....?

రచన:
ప్రొ॥ జె. బి. ఎస్. హాల్డేన్,

నీళ్ళు నములుతూ 'సమత'తో రాజకీయ జీవితాల్ని ప్రారంభించిన అట్లీ, బెవిన్ చివరకు మారిసన్ కూడా చర్చిల్‌ని సంతృప్తిపరచి సంతోషపెట్టేలా యుద్ధాన్ని గురించి మాట్లాడుతున్నారు. కాని సామాన్య ప్రజలకు, స్త్రీలకు, పురుషులకు యుద్ధం అంటే ఏమిటో, దాని ప్రయోజనం ఏమిటో ఒకసారి చూద్దాం. నేను మాట్లాడే యుద్ధం సుఖప్రదమైన, లాభసాటి అయిన వలసదేశాల యుద్ధం గాదు. ధనికులకు, వ్యాపారస్తులకు సుఖప్రదం - వారు కావాలని యుద్ధం చేసేది. లాభసాటి— ఓ! మారణాయుధాల అమ్మకం— అవసర వస్తువుల వెల అధికం— ఇంకేం కావాలి, కాని దేశదేశాల తిరుగుతూ రోగాలకి, యుద్ధప్రమాదాలకి గురి అయ్యే సైనికులకి, బాంబుల వర్షంలో నిలువనీడ లేని రంగుజాతుల ప్రజలకీ సుఖం లేకపోవచ్చు— లాభకరం కాకపోవచ్చు కాని నేను చెప్పే యుద్ధం వలసదేశాల మీద కాక, పెద్దరాజ్యాల (రష్యా-అమెరికా-బ్రిటన్) మధ్య మరొక ప్రచండయుద్ధం—సకల మానవలోకాన్ని ముంచెత్తే మారణయుద్ధం

ఈరోజు బ్రిటిష్ మంత్రివర్గంవారు మాట్లాడే యుద్ధం అమెరికాతో కలిసి రష్యాపై యుద్ధం అటువంటి యుద్ధానికి అమెరికాకు యూరప్‌లో సైనిక స్థావరాలు అవసరం దానికి బ్రిటన్ చాలా ఉపయోగిస్తుంది వారికి.

అమెరికన్ జర్నలిస్టులు అప్పుడే బ్రిటన్ 'విమానవాహకనౌక'గా చాలా ఉపయోగిస్తుంది-అమెరికన్ యుద్ధ విమానాశ్రయమే బ్రిటన్ అంటూ మాట్లాడుతున్నారు. రాకెటు బాంబులు, విషక్రిములు శత్రుదేశాలు అనబడే రష్యా, యూరప్‌లమీద వెదజల్లేందుకు స్థావరంగా ఉపయోగిస్తారనటంలో సందేహం లేదు అలా ఉపయోగిస్తే యూరప్ రాజ్యాలు, రష్యా 1940 నుంచి 45 దాక హిట్లరు చేసినట్లు బ్రిటన్ మీద బాంబులవర్షం కురిపించక మానరు. వారికి ఏటంబాంబులు ఉంటే (బహుశా ఉండే ఉంటాయి) వాటిలో ఒకభాగం తప్పకుండా బ్రిటన్ మీద ప్రయోగిస్తారు. రష్యన్‌లు ఇంత వరకు ఏటంబాంబులు తయారుచేసి ఉండకపోవచ్చు కాని వాటిని తయారుచేయుటకు కావలసిన 'ప్లుటోనియం, యురేనియం, ఐసోటోప్'లు వారికి ఉన్నాయి. బహుశా వారు ఏటంశక్తిని పరిశ్రమలలో ఉపయోగించి ప్రజోపయోగానికి కృషిచేస్తూ ఉండచ్చు. దానికి కారణం మనుష్య శ్రమశక్తిని తగ్గించి పరిశ్రమలను వృద్ధిచేస్తే నష్టమయి నాశమయే కోటీశ్వరులు అక్కడ లేకపోవటమే.

క్రితంసారి మొదటి ప్రపంచయుద్ధం అయిన తర్వాత జర్నలిస్టులు సాధారణ బాంబుల ఫలితాల్ని వర్ణించినట్లు, యిప్పుడు సైంటిస్టులనుకొనే పెద్దలు కొందరు ఏటంబాంబుశక్తి— అంటే ఎంతమందిని చంపగలదు, ఎంత విజ్ఞాన ప్రపంచాన్ని నాశనంచేయగలదు — గురించి కాకమ్మ కథలను ప్రచారంచేస్తున్నారు 1938లో 'లఫ్ట్‌వేవ్' (బాంబు) దెబ్బవల్ల యాభై వేలు మొదలు లక్షవరకు మనుష్యులు చనిపోవచ్చునని అంచనావేసి చెప్పారు. నిజంగా అదేవిధంగా లండన్‌లో చనిపోవటం జరిగింది ఈరోజుల్లో ఏటంబాంబు పడ్డట్టయితే 20 లక్షలమంది చనిపోతారు. అనేక లక్షలమంది రోగపీడితులవుతారు బాంబుపడ్డ ప్రదేశం (కొన్ని మైళ్ళ ప్రదేశం అనేక శతాబ్దాలదాక నివాసయోగ్యం కాదు జీవం అనేది ఉండదు. అమెరికాకి దగ్గర కాకుండా చాలాదూరంలో సైనికస్థావరాల్ని ఏర్పాటు చేసుకోవాలని అమెరికావారు అనటానికి యింకొక కారణంకూడా వుంది రాకెటు బాంబులు ప్రయోగిస్తే, వాటిలో చాలాభాగం చేరవలసిన ప్రదేశం చేరకుండానే వదిలిన స్థావరానికి వెనక్కి తిరిగి పేలుతాయి. కనక అమెరికావారు ఉపయోగించే రాకెటు బాంబులు కొన్ని బ్రిటన్ దాటకముందే పేలి బ్రిటిష్ వారినే నాశనంచేస్తాయి.

అన్నిటికన్నా ప్రమాదకరమైంది విషక్రిముల విషయం. దీని విషయం అమెరికా పరిశోధన జరుపుతోంది. ఏ దేశం ఈ క్రిములను ఇతరదేశాలపై ఉపయోగిస్తుందో ఆ దేశం మీదికే ఈ క్రిములు పాకే అవకాశముంది. కాని అమెరికావారు అట్లాంటిక్ సముద్రాన్ని దాటి తమ దేశంమీదికి ఈజబ్బులు ప్రవేశించవని అంచనావేసి ఉండచ్చు. కాని యూరప్‌లో వెదజల్లబడిన క్రిములు చాలా తేలికగా బ్రిటన్‌లో ప్రవేశిస్తాయి. ఉదాహరణకు: బంగాళా దుంపలు గోధుమ పంటలు పాడుచేసే క్రిములు యూరప్ మీద వెదజల్లితే, వారు పాడయిన, జబ్బుగల బంగాళాదుంపలను, గోధుమలను బ్రిటన్ మీద తప్పక బాంబులద్వారా వేస్తారు. దానితో బ్రిటన్‌లో పంటలు పాడవుతాయి అప్పుడు అమెరికావారు వారి దేశాన్నుంచి గోధుమలు దిగుమతి చేస్తే దిగుమతి సమయంలో ఓడలగుండా వారి దేశానికి ఎక్కడ వస్తుందేమోనని గోధుమ దిగుమతులు కూడ చేయరు. దాంతో అనేక లక్షల ప్రజ బ్రిటన్‌లో తిండిలేక చావవలసివస్తుంది.

అమెరికా, రష్యాలమధ్య యుద్ధం తీసుకొచ్చి దానిలో పాల్గొనాలని ప్రయత్నాలు చేస్తున్న మంత్రులను బలపరుస్తూ ఉంటే భవిష్యత్‌లో సుఖశాంతులకోసం ప్లానులు వెయ్యటం అర్థంలేనిపని మనలో—ప్రజాసామాన్యంలో—చాలామందికి భవిష్యత్తు ఆలోచించటం లేదు సోవియట్ రష్యా అటువంటి యుద్ధాల్ని కావాలని కోరటంలేదు. ప్రచారం చేయటంలేదు. కొద్ది సం॥లు యుద్ధమనేది లేక శాంతి ఉంటే రష్యా భవిష్యత్తులో ప్రపంచంలో సాటిలేని ప్రజాపాలిత దేశంగా ఉంటుంది నిజానికి అమెరికా సామ్రాజ్యవాదులు భయపడేది అదే. చైనాలో కమ్యూనిస్టు సైన్యాలు విజయం పొందటంతో, ఆసియాలో అమెరికా వారికి రష్యామీద దాడికి స్థావరాలు పోతున్నాయి యూరప్‌లోని రష్యా భాగంపై దాడి చేయాలంటే యూరప్‌లో సైనికస్థావరాలు కావాలి.

స్వీడిష్ ప్రభుత్వం పచ్చి కమ్యూనిస్టు వ్యతిరేక ప్రభుత్వమైనా రష్యాతో య—

(మిగతా 13వ పేజీలో)

(12 వ పేజీ తరువాయి)

తాను స్థావరంగా ఉపయోగపడేందుకు సమ్మతించటంలేదు. బ్రిటన్ నిశ్చింతగా జీవించి ఉండాలంటే అమెరికన్ యుద్ధవిమానవాహక నౌకగా ఉపయోగపడరాదని, ఒక్క కమ్యూనిస్టులకే కాక ప్రతిఒక్కరికీ కనిపిస్తుంది ప్రచండయుద్ధమే ప్రారంభమైతే అందులో చిక్కుకోకుండా ఉండటం సాధ్యంకాదు. కాని బ్రిటన్ అమెరికన్ సైనిక స్థావరంక్రింద ఉపయోగపడదుఅని స్పష్టం చేస్తే బహుశా అటువంటి యుద్ధప్రమాదాన్ని కొంతవరకు తొలగించవచ్చు. బహిరంగంగా బ్రిటిష్ ప్రభుత్వం అమెరికాయుద్ధ ప్రలాపానికి సాయపడతానని మాట ఇవ్వకపోవచ్చు కాని ప్రజలకి తెలియకుండా సంధుల ద్వారా, వాగ్దానాల ద్వారా యుద్ధాలకి దారితీశారనేది చరిత్ర చాటుతున్న సత్యం. బ్రిటిష్ ప్రభుత్వం వాగ్దానం చేస్తే అమెరికన్ ప్రభుత్వం ఆటంబాంబునుచూపి గొంతునొక్కి యుద్ధంలోకి బ్రిటన్‌ని ఈడ్చకుండా ఉండదు. కాని బ్రిటిష్ ప్రజానీకం మరొక ప్రపంచ సంగ్రామం కావాలని కోరటంలేదు. మారణ శక్తుల యుద్ధమంటే ఏమిటో తెల్సుకున్నవారు ఎవరూ, అటువంటియుద్ధం కావాలని అనరు.

యుద్ధంవల్ల ప్రజలు ఎలాచనిపోతారో రాయాలంటే ఎంతైనా రాయచ్చు. యాటంబాంబు సెగ పొగలలో తాత్కాలికంగా బయటపడ్డా తర్వాత చనిపోతారు. 'రేడియో స్ట్రోంషియమ్' హరించుకోటంవల్ల ఎముకలు కుళ్ళి చనిపోతారు బాంబులు విషవాయువు వల్ల ఊపిరి తిత్తులుచెడి రక్తహీనతవల్ల చనిపోతారు. పిల్లలు వారు పెరుగుటకు కావలసిన రక్తాణువులు క్షీణించటంవల్ల పెద్దలకంటె ముందుగానే చనిపోతారు.

ఇంతవరకు బ్రిటిష్‌ప్రజలు చేయాల్సినంతగా యుద్ధ వ్యతిరేక ఆందోళన చేయటంలేదు. ఇప్పటికైనా మేల్కొని యుద్ధోన్మాదాన్ని అరికట్టకపోతే తర్వాత తలనిండామునిగి 'నేను యుద్ధంచేయను' అంటే వినేవాడుండడు 'ప్లుటోనియం' కరువు 'సగ్రత' ఫాసిస్టులను ప్రజలనుకూడాతినేస్తాయి. నిర్మాణయుత్తమైన రాజకీయశక్తుల కృషివలననే యుద్ధంలోనుంచి బయటపడగలం. మీరూ, మీ పిల్లలు జీవించి ఉండాలంటే ఇప్పటినుంచి యుద్ధోన్మాదాన్ని అరికట్టండి.

భ్రాతల్లారా ! ★

రచన:
గోపాల

సాగించండి మహోజ్జ్వల సమరం
సత్యము కార్మిక కర్షక విజయం
తథ్యము పీడిత మానవ విజయం......సా

— రైతులపై రాజుల పెత్తనము, కా
కార్మికులను దోచెడి యజమాని, కూ
లీలను పీల్చెడి భూస్వామి, చిన్న
వర్తకు నణచెడి కోటీసుల్, జన
రక్తము త్రాగెడి ధనికుల పీడన
దగ్ధముచేయగ, దుర్గలు తీరగ......సా

— భత్యానికి లేని ఉపాధ్యాయా, అల
వెన్నులు గిట్టని ఆఫీసర్, జీ
తానికి నోచని సైనికుడా,
విజ్ఞానముకోరెడి విద్యార్థీ, ఉ
ద్యోగము లేని నిరుద్యోగీ, క్షు
ద్బాధతో కుములు అనాథుల్లారా !
కార్మిక కర్షక భ్రాతల్లారా !
లెండోయ్ కత్తులు దూయండోయ్,
రండోయ్ శక్తిని చూపండోయ్

మనిషిని మనిషే దోపిడిచేయు, స
మాజ పునాదులు పెకలించండి, ధ
నాఢ్యుల పాలన నరికట్టండి......

— పోయేదేమీ లేద్రా, పొగ
చూరిన జీవితమేన్రా, దిగ
దీసిన కష్టాలేన్రా, బిగ
దీసిన బంధాలేన్రా–
లెండోయ్ కత్తులు దూయండోయ్
దారండోయ్ శక్తిని చూపండోయ్

నవ్యసమాజము నిల్పండి, జన
తంత్ర ప్రభుత్వము నిర్మించండి
సాగించండి మహోజ్జ్వల సమరం.

8 వ పేజీ తరువాయి

భరద్వాజ్. కళ్లు తెరచేప్పటికి కట్టెదుట పోలీసులు. క్షయవ్యాధి పీడితుడై 5 సంవత్సరాలుగా రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనని భరద్వాజ్ పై అరెస్టువారంటు! 'శాంతి రక్షణకోసం' ఈఅరెస్టుకి భరద్వాజ్ అరెస్టు వారంటు చూసి చిరునవ్వు నవ్వాడు 'సరే, బయలుదేరుతున్నాను' అని దుస్తులు మార్చుతున్నాడు. ఆ సమయంలో భార్య మనోరమ యింటివద్ద లేదు. క్షీణించిన తనచేత్తో భార్యకు ఉత్తరం వ్రాశాడు. తన 'మిత్రుడు' లాల్ బహదూర్ శాస్త్రి చలవవల్ల అదే తన భార్యకు ఆఖరిఉత్తరం అవుతుందని భరద్వాజ్ ఊహించియుండడు భరద్వాజ్ బలహీన శరీరం కాంగ్రెస్ మంత్రుల జైలుకు బయలుదేరింది ఆయనకు పరిచర్యలు చేసే కామ్రేడ్స్ అంతా కగ్గోలుపెట్టారు. 15 మేడ మెట్లు దిగటానికి 45 నిమిషాలు పట్టింది. అంత బలహీన స్థితిలో వున్నాడు. అసలు మంచం దిగవద్దని డాక్టరు సలహా. యింతలో ఆయన ముసలితల్లి తన నవమాసాలు మోసి, కని, పెంచి దేశ సేవకు అర్పించిన తన ముద్దుబిడ్డ స్థితినిచూసి డగ్గుత్తికతో, 'ఎక్కడికి నాయనా!' అంది 'కాంగ్రెసుమంత్రుల జైలుకమ్మా!' అన్నాడు భరద్వాజ్ అంత బలహీన స్థితిలో పోలీసులాయన్ని నడిపించారు. కనీసం డోలీకూడా తీసుకరాలేదు. సంవత్సరంతర్వాత భరద్వాజ్ ఆ ఇంటిగేటు దాటాడు అదేమొదలు ఆఖరు కూడా! వెళుతూ, వెళుతూవున్న ఓపికనంత కూడగట్టుకొని, పిడికిలి బిగించి 'కమ్యూనిస్టు పార్టీ జిందాబాద్' అని విశ్వ విప్లవనినాదం చేశాడు భరద్వాజ్! 104 డిగ్రీల తీవ్రజ్వరం! అందులో క్షయవ్యాధిలో! పైపెచ్చు కాలినడక! వీటన్నిటి దాడికి ఆయనశరీరం తట్టుకోలేక పోయింది. మరి నాల్గు రోజులకు ఆయన ప్రాణాలు వదిలాడు కనీసం యీ వార్తని భరద్వాజ్ యింటికి తెలియజేయలేదు ప్రభుత్వము. 'శాంతిరక్షణ' పేరిట ఒక విప్లవ యోధుని గొంతుకోసింది కాంగ్రెసు ప్రభుత్వం పండిట్ నెహ్రూ సహచారిగా రాజకీయ రంగంలో ప్రవేశించిన ఒక వీరయోధుడు ప్రధాని నెహ్రూ జైలుగోడలమధ్య ప్రాణాలు వదిలాడు. ఇంగ్లీషుప్రభుత్వం భరద్వాజ్ ఆరోగ్యాన్ని దిగమింగింది. కాంగ్రెసు ప్రభుత్వం ఆయ ప్రాణాలను పొట్టబెట్టుకున్నది

ఓవిప్లవయోధుడా! భరద్వాజ్! కష్టసహిష్ణుతా, రాజ్యధురంధరతా మూర్తీభవించిన ఓ అమరజీవీ! నీకివే జోహార్లు! అదిగో! పీడితజన ముక్తకంఠం! ప్రపంచ విప్లవ విపంచితంత్రుల విజయనాదం! ఆస్మృతిలో నీస్మృతి లీనమై కష్టజీవులను కర్తవ్య ప్రేరితులను చేస్తుంది. పీడితజన శల్యములను ఏర్చికూర్చి నిర్మించిన సింహాసనాలను పెకలించివేస్తుంది.

బాకీల లిస్టు

రోజురోజు ప్రభుత్వదమననీతి ఎక్కువవుతున్న యీ రోజుల్లో మన ఏజెంట్లు బాకీలు సరిగా తీర్చనియెడల పత్రికానిర్వహణ కష్టమవుతుంది. యీ క్రింది జిల్లావారీగా బాకీల లిస్టు తెలియజేస్తున్నాను. అందరు వెంటనే తమ బాకీలను తీర్చివేయాలని ప్రార్థన

గుంటూరుజిల్లా

	రూ		రూ
తెనాలి	80	బాపట్ల	36
రేపల్లె	11	బ్రాహ్మణకోడూరు	86
వేటపాలెం	15	దుగ్గిరాల	8
పచ్చలతాడిపర్రు	3	పెదపాలెం	3
నందిగామ	25	పెనుగంచిప్రోలు	21
పత్తిపాడు	18	పొన్నూరు	16
నేలపాడు	28	నంబూరు	15
కొలకలూరు	13	నర్సరావుపేట	9
చేబ్రోలు	3	ఒంగోలు	8
వినుకొండ	11	ఒంగోలు	4
గుంటూరు		భట్టిప్రోలు	9
(student)	187	చీరాల	9

కృష్ణాజిల్లా

వీరులపాడు	4	కైకలూరు	5
పెడన	20	మచిలీ	3
బెజవాడ	180	కంచికచర్ల	8
మోపిదేవి	4	కవులూరు	11
గుడివాడ	8	పామర్రు	10
చల్లపల్లి	18	అవనిగడ్డ	5
కాటూరు	5	గన్నవరం	14
కోడూరు	7	గంపలగూడెం	12
తిరువూరు	8	ఉయ్యూరు	9
గుడ్లవల్లేరు	11	కొత్తపాలెం	11
వత్సవాయి	5		

తూర్పుగోదావరి

	రూ		
కాకినాడ (stall)	10	అయినవల్లి	1½
,, student)	37	రామచంద్రపురం	27
పెద్దాపురం	32	కొత్తపల్లి	5
ఆచంట	10	అంబాజీపేట	8
రాజమండ్రి	77	దుల్ల	12
అంతర్వేది	17	అమలాపురం	5

పశ్చిమగోదావరి

కొవ్వూరు	8	నర్సాపూరు	18
భీమవరం	2	ఉండి	10
నిడదవోలు	17	ఏలూరు	14
పాలకొల్లు	4	తణుకు	28
మొగల్తుర్రు	9	అత్తిలి	9
పెనుగొండ	3		

కర్నూలుజిల్లా

నంద్యాల	5	నందికొట్కూరు	14
యర్రగుంట్ల	17	వెలుగోడు	8
ఆత్మకూరు	9	పత్యాం	7
కర్నూలు	39		

పైజూపిన బాకీలు తీర్చనిదే వచ్చే సంచికలు ఎవరికిని పంపబడవు. మిగతా కొన్ని వివరాలు వచ్చే సంచికలో—

— మేనేజరు

హెచ్చరిక

ఆంధ్రవనిత వీరేశలింగం ప్రత్యేక సంచిక ప్రజాశక్తిప్రెస్‌లో సీలుచేయబడింది. అనేక మంది పాఠకులు, ఏజంట్లు తరువాతసంచిక ఎప్పుడువస్తుందని ఉత్తరాలు రాస్తున్నారు ప్రెస్ మార్పుకు పర్మిషన్ రాగానే కొద్ది రోజులలోనే సంచికను తీసుకరావటానికి ప్రయత్నం చేస్తున్నాం.

మేనేజరు,
ఆంధ్రవనిత.

(1-వ పేజీ తరువాయి)

పంచుతూంది. మా గెరిల్లా దళాల దెబ్బలకు నైజాం నవాబు గుండెలు అదిరిపోతున్నాయి.

ఇట్టి సమయంలో నైజాం ప్రభుత్వ కల్లబొల్లి కబుర్లకు విలువ శూన్యమని ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీలకు తెలుసు. నైజాం నవాబు, దేశముఖుల, జాగీర్దారుల, రజాకార్ల గోరీలపైనే ప్రజారాజ్యం స్థాపించబడుతుందని స్పష్టపరుస్తున్నాము.

8వ తేదీ పత్రికల్లో 'కమ్యూనిస్టులు రంగు ఫిరాయించారని' ఒక హైదరాబాద్ వార్త ప్రకటించబడింది. 'రజాకార్లకు, కమ్యూనిస్టులకు రాజీచేసి' స్టేటుకాంగ్రెసును అణచడానికే నైజాం ప్రభుత్వం కమ్యూనిస్టులపైని నిషేధం తొలగించిందని మరొక ఢిల్లీవార్త సృష్టించబడింది.

అవన్నీ అబద్ధాలని స్పష్టపరుస్తున్నాము. ఆడ్వర్టైజుమెంటు డబ్బులకోసం నైజాం నవాబును పొగుడుతూ వ్యాసాలు ప్రకటించిన 'జన్మభూమి' లాంటి పత్రికలు, నైజాం నవాబుతో చావుబ్రతుకుల పోరాటం సాగించుతున్న కమ్యూనిస్టులపై యిలాంటి నిందలు వేయడం హేయమని నిరసించుతున్నాము.



400 యేండ్లుగా తెలంగాణా ప్రజలను పీడించుతున్న నైజాం నరకాసురుడితో రాజీ ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు పార్టీలకు ఎన్నటికీ లేదు. రైతాంగాన్ని సమస్తవిధాల దోచుకుంటున్న దేశముఖుల, జాగీర్దారులతో మాకు రాజీ లేనేలేదు. తెలుగుతల్లులను అవమానించిన నైజాం గూండాలు రజాకార్లతో మాకు రాజీ ఎన్నటికీ వుండదు.

'నైజాం నవాబు ఛత్రఛాయలక్రింద బాధ్యతాయుత ప్రభుత్వం' కావాలని ప్రాధేయపడుతున్నది స్టేటు కాంగ్రెసు నాయకులు. ఇప్పుడున్న ప్రభుత్వంలో తమకు మెజారిటీ యిస్తే చాలు పాదాక్రాంతులవుతామని నైజాం నవాబుతో రాజీబేరాలు సాగించుతున్నది స్టేటు కాంగ్రెసు నాయకులు. తమ ప్రతిష్ఠ నిలవడానికి రజాకార్లను నామమాత్రంగా నిషేధించితే చాలు; తమ శిష్యులు స్టేటు కాంగ్రెసువారిని నైజాం మంత్రివర్గంలోకి తీసికుంటే చాలు; నైజాం నవాబుతో శాశ్వత ఒడంబడిక చేసికుంటామని దేవులాడుతున్నది నెహ్రూ ప్రభుత్వం.

నైజాం నవాబుతో 'యథాతథపు ఒడంబడిక' చేసికొని నెహ్రూ ప్రభుత్వం తెలంగాణా ప్రజాసమరానికి ద్రోహం చేసింది. నైజాం ప్రభుత్వానికి మారణాయుధాలు, పెట్రోలు కిరోసిన్ సప్లయి చేసింది. వాటితో నైజాం గూండాలు తెలంగాణా గ్రామాలను భస్మీపటలం చేస్తున్నారు. యాదగిరి వంటి వీరులను కాంగ్రెసు ప్రభుత్వం అరెస్టుచేసి నైజాం పోలీసులకు అప్పగించింది. మాకు ఆశ్రయమిచ్చిన మునగాల రైతాంగంపై దౌర్జన్యంచేసి 150 మందిని కాంగ్రెసు ప్రభుత్వం డిటెయిన్ చేసింది. ఈ సత్యాలను తెలంగాణా ప్రజలు ఎన్నటికీ మరవరు.

ఇండియన్ యూనియన్‌లో జమీందార్లు కోటీశ్వరులతో కలసి రైతులను, కూలీలను నెహ్రూ ప్రభుత్వం అణుస్తూంది. ప్రపంచ రాజకీయాలలో ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదులకు నెహ్రూ ప్రభుత్వం వంతపాడుతోంది.

అట్టి నెహ్రూ ప్రభుత్వం సైన్యాలను పంపి తెలంగాణా ప్రజలను విముక్తి చేస్తుందనే నమ్మకం మాకు లేదు. వస్తేగిస్తే, నైజాం నవాబుతో రాజీపడుతుంది. దేశముఖులు, జాగీర్దారులతో కలుస్తుంది. తెలంగాణాలో ప్రజాసైన్యాలు నిర్మించుతున్న ప్రజారాజ్యాన్ని నాశనం చేసి ఫ్యూడల్ బానిసత్వాన్ని పునః ప్రతిష్ఠించడానికి పూనుకొంటుంది. రైతులకు పంచిన భూమిని తిరిగిలాక్కొని దేశముఖులకు ఇస్తుందని మాకు తెలుసు. గత రెండేళ్ల అనుభవం ద్వారా తమ మిత్రులెవరో, శత్రులెవరో తెలంగాణా ప్రజలు గ్రహించగలిగారు. ఇక మోసపోరు.

నైజాం నవాబు, రజాకార్లు, దేశముఖులు, జాగీర్దారులు వగైరా ప్రజాద్రోహులంతా, ఆంధ్ర జాతి శత్రులందరి గోరీలపైనే ప్రజారాజ్యం స్థాపించబడుతుందని ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు పార్టీలు విశ్వసించుతున్నాయి. హైదరాబాద్ సంస్థానంలోని మహారాష్ట్ర, కన్నడ ప్రాంతాలు వారివారి మాతృభూములలో కలుస్తాయి. తెలంగాణా ఆంధ్రదేశంలో చేరుతుంది. ముక్కోటి ఆంధ్రప్రజలు సుఖసంపదలతో తులతూగే ప్రజారాజ్యం విశాలాంధ్రలో నిర్మించబడుతుంది.

తెలంగాణా ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు పార్టీల తరఫున అధికారయుతంగా యీ ప్రకటన చేస్తున్నాము. పెట్టుబడిదారీ పత్రికలు, కాంగ్రెసు నాయకులు సృష్టించే అబద్ధాలను నమ్మవద్దని ఆంధ్రప్రజానీకానికి విన్నపం చేస్తున్నాము.

బద్దం ఎల్లారెడ్డి,
అధ్యక్షులు, ఆంధ్రమహాసభ
రావి నారాయణరెడ్డి,
కార్యదర్శి, ,,
దేవులపల్లి వెంకటేశ్వరరావు,
కార్యదర్శి, కమ్యూనిస్టుపార్టీ
మఖ్దూం మొహియుద్దీన్,
అధ్యక్షుడు, హై. ట్రే. యూ. కాంగ్రెసు
రాజ్ బహదూర్ గౌర్,
కార్యదర్శి ,,

గమనిక

వచ్చే సంచికనుండి 24 పేజీలు వేసి నాలుగణాలు ఖరీదు పెట్టాలని అనేకమంది పాఠకులు వ్రాస్తున్నారు. చదువరులు, ఏజంట్లు తమ తమ అభిప్రాయాల్ని వెంటనే పంపగోరాం.

— మేనేజరు

Edited by S. V. NARASAIAH — Printed & Published by N. V. Narayana from Navayuga office, Main Road, Kottapet, Guntur, and Printed at Abhyudaya Press, Bezwada.